జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 45 విశాఖపట్నం శనివారం 30 అక్టోబరు 2021 8 పేజీలు వెల : 5.00


# ప్రతి గ్రామానికి ఇంటర్ నెట్, డిజిటల్ లైబ్రరీ..: జగన్



తాడేపల్లి,అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీకి అంతరాయం లేని బ్యాండ్ విడ్త్‌తో ఇంటర్నెట్‌ను ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి గ్రామానికి ఇంటర్ నెట్, డిజిటల్ లైబ్రరీలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నంతో పాటు తూర్పుగోదావరి జిల్లాలలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, వర్క్ ఫ్రం హెూం కాన్సెప్ట్‌లో భాగంగా గ్రామాల నుంచే పనిచేసే పరిస్థితి రావాలని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీల నిర్మాణాల ప్రగతిపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు. రాష్ట్రంలో 12,979 పంచాయతీల్లో వైఎస్ఆర్ విలేజ్ డిజిటల్ లైబ్రరీలు నిర్మాణం చేపడుతున్నామని, మూడు దశల్లో విలేజ్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నామని అధికారులు పేర్కొన్నారు. తొలి విడతలో చేపడుతున్న 4530 విలేజ్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణ పనుల ప్రగతిపై సీఎంకు వివరించారు. చదవండి: మంత్రి పేర్ని నానితో సినీ నిర్మాతల భేటీ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు ఉపయోగపడాలని, విలేజ్ డిజిటల్ లైబ్రరీలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వీటి నిర్వాహణపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. జనవరి నాటికి తొలిదశలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు తెలియజేయగా.. అదే సమయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించాలని సీఎం అన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్ కంప్యూటర్లు, సిస్టం ఛైర్లు, ప్లాస్టిక్ ఛైర్లు, ఫ్యాన్లు, ట్యూబులైట్లు, ఐరన్ రాక్స్, పుస్తకాలు, మేగజైన్‌ల ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. ఉగాది నాటికి ఫేజ్1లో కంప్యూటర్ పరికరాలతో సహా అందుబాటులోకి మొదటి దశ డిజిటల్ లైబ్రరీలు డిసెంబరు 2022 నాటికి ఫేజ్2 పూర్తి చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. జూన్ 2023 నాటికి మూడో దశ డిజిటల్ లైబ్రరీల నిర్మాణ లక్ష్యంగా నిరేశించుకోవాలని, తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో అన్‌ఇంటరెప్టడ్ బ్యాండ్‌విడ్త్‌తో కూడిన ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తుందని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశానికి పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ ఎం మధుసూధన్ రెడ్డి, ఏపీటీఎస్ ఎండీ ఎం నందకిషోర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆసరాగా నిలుస్తున్న జన్ ధన్ పథకం..

## ఇప్పటి వరకు ఎంత మంది ఖాతాలు తీసుకున్నారో తెలుసా..?




న్యూఢిల్లీ, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ప్రధానమంత్రి జన్ ధన్ యోజన .. దేశ ప్రజలందరికీ సుపరిచితమైన పేరు ఇది. ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనాలు తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో భారతీయ జనతా పార్టీ తొలి విడత సంకీర్ణ ప్రభుత్వం అమలు చేసిన కొన్ని కీలకమైన పథకాల్లో ఇదీ ఒకటి. దిగువ మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు జీరో బ్యాలెన్స్‌తో బ్యాంకుల్లో అకౌంట్లను తెరవడానికి ఉద్దేశించిన స్కీమ్. ఒకరకంగా నరేంద్ర మోడీ మానస పుత్రికగా దీనిని చెప్పుకోవచ్చు. ఈ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు అక్టోబర్ 2021 వరకు ఏడు సంవత్సరాలలో 44 కోట్లకు పెరిగాయని ఆర్థిక మంత్రిత్వశాఖ శుక్రవారం తెలిపింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ఆగస్టు 15, 2014న ప్రధాన నరేంద్రమోదీ ప్రకటించారు. అందరికి జీరో అకౌంట్ బ్యాంకు ఖాతా ఉండి సౌలభ్యం పొందడానికి ఆగస్టు 28, 2014లో ఈ పథకాన్ని ప్రారంభించారు మోదీ. ఈ జాతీయ మిషన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకింగ్, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్ వంటి ఆర్థిక సేవలను పొందేలా చేయడం కోసం దీనిని ప్రారంభించారు. నేషనల్ ఇ-నమ్మిట్ ఆన్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజర్-రోడ్ మ్యాప్ ఫర్ యాన్ ఇన్‌క్లూజివ్ భారత్ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆర్థిక సలహాదారు మనీషా సెన్‌శర్మ మాట్లాడారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ప్రారంభించిననాటి నుంచి ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ ఖాతాల ద్వారా ఎంతో (మిగతా 2లో..)

# రేవంత్‌కు రోజూ రాజకీయాలు కావాలి: పేర్ని నాని



అమరావతి, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ట్వీట్‌పై ఏపీ మంత్రి పేర్నినాని స్పందించారు. టీఆర్ఎస్ పార్టీ అయినా, ఇంకో పార్టీ అయినా డైరెక్ట్‌గా మాట్లాడాలని నాని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి రోజూ రాజకీయాలు కావాలని, రోజూ రాజకీయాల్లో ఉండాలనేకునేవారు ఇలాగే మాట్లాడతారని పేర్ని నాని వ్యాఖ్యానించారు. తాను కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలపైనే మాట్లాడానని తెలిపిన నాని.. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉంది కాబట్టే కొత్త పార్టీలు వస్తున్నాయన్నారు. తెలంగాణలో తీర్మానం చేస్తే రెండు రాష్ట్రాలు కలిసిపోతాయని, కొత్త పార్టీ ఎందుకని పేర్ని నాని ప్రశ్నించారు. ఏపీలో పార్టీ పెడతానన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కామెంట్లపై మంత్రి పేర్ని నాని గురువారం స్పందించిన సంగతి తెలిసిందే. రెండు రాష్ట్రాల్లో పార్టీ ఎందుకు.. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేస్తే పోలా అని చమత్కరించారు. కేసీఆర్ పార్టీ పెట్టాలని మేము కూడా కోరుకుంటున్నాం అన్నారు పేర్ని నాని.

# ప్రముఖ కన్నడ నటుడు పునీత్ రాజ్ కుమార్ కన్నుమూత



కర్ణాటక, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: కన్నడ పవర్ స్టార్, స్టార్ హీరో పునీత్ రాజ్ కుమార్ కన్నుమూశారు. నేడు ఉదయం జిమ్ చేస్తూ గుండెపోటు కి గురయ్యారు. చికిత్స నిమిత్తం బెంగళూరు లోని విక్రమ్ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. వెనిలేటర్ పై చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పునీత్ రాజ్ కుమార్ మరణం తో సినీ పరిశ్రమ లో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. ఆయన మృతి పట్ల ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఈ విషయం పట్ల తెలుగు సినీ పరిశ్రమ కి చెందిన ప్రముఖులు సైతం సోషల్ మీడియా వేదిక గా కన్నీటి వీడ్కోలు పలుకుతున్నారు. ఈయన మరణం కన్నడ మరియు భారతీయ సినీ పరిశ్రమ కి తీరని నష్టం అంటూ చెప్పుకొచ్చారు.

## వడ్డీతో సహా చెల్లిస్తాం: చంద్రబాబు

చిత్తూరు: టీడీపీ మళ్లీ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజక వర్గమైన కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొందరు అధికారులు, పోలీసులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# బాణాసంచాపై సుప్రీంకోర్టు నిషేధం..

## గ్రీన్ క్రాకర్స్ తయారీకి మాత్రమే అనుమతి..

న్యూఢిల్లీ, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి. మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం బాణాసంచా తయారీ, అమ్మకాలపై సర్వోన్నత న్యాయస్థానం పూర్తి నిషేధం విధించింది. కోర్టు ఆదేశాల మేరకు తయారు చేసిన, తయారు చేయని అటువంటి బాణసంచాలను ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో విక్రయించడానికి అనుమతించబడదని సుప్రీంకోర్టు తెలిపింది. అదే సమయంలో గ్రీన్ బాణసంచా మాత్రమే తయారు చేసి విక్రయించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది కాకుండా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తో సహా ఆన్‌లైన్ ఈ-కామర్స్ కంపెనీలు ఆన్‌లైన్‌లో బాణసంచా అమ్మడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ-కామర్స్ కంపెనీ బాణాసంచా విక్రయిస్తే, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు (మిగతా 2లో..)



# అమరావతి రైతులు పాదయాత్ర చేసుకోవచ్చు..

## షరతులతో అనుమతినిచ్చిన హైకోర్టు..




అమరావతి, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసే క్రమంలో రాజధాని రైతులు మహా పాదయాత్రకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అమరావతి పరిరక్షణ సమితితో కలిసి 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో 45 రోజుల పాటు మహా పాదయాత్ర చేపట్టాలని భావించారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని డీజీపీ గౌతమ్ సవాంగ్ ఈ పాదయాత్రకు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. అయితే డీజీపీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అమరావతి పరిరక్షణ సమితి, రాజధాని రైతులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని శుక్రవారం విచారించిన రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం షరతులతో పాదయాత్రకు అనుమతిచ్చింది. ఈ సందర్భంగా 'రైతుల పాదయాత్రతో శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. గ్రామాల్లోకి వెళ్లినప్పుడు రైతులపై రాళ్లు విసిరే ప్రమాదం ఉంది' అని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించగా..'రైతులు శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటారని.. ఇందుకు పోలీసులు అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల్లో సహేతుకమైన కారణాలు లేవు' అని రైతుల తరపున లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. ఇద్దరి వాదనలు విన్న హైకోర్టు పాదయాత్రకు అనుమతిస్తే పోలీసులు, ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించింది. అనంతరం రైతుల పాదయాత్రకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది.

## సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద

నాగార్జునసాగర్: నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక కొనసాగుతుండటంతో రెండు క్రస్ట్ గేట్లను 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 590 అడుగులు( 312.0450టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి మొత్తం 82,114 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 62,324 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు(215.8070టీఎంసీలు) కాగా ప్రస్తుతం 874.90 అడుగులుగా(163.2008టీఎంసీలు) ఉంది. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 18,580 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.




## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు హనిమిరెడ్డి హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఎంపిక:పి డి కె.వెంకయ్య



మైలవరం అక్టోబర్ 29ప్రజాపాలనప్రతినిధి మైలవరం లోని లక్కిరెడ్డి హనిమీ రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల కు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకయ్య శుక్రవారం తెలిపారు ఇటీవల గన్నవరం లో జరిగిన విజయవాడలోని పాయ కాపురం కు చెందిన సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ విభా గంలోజిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. స్థానిక హైస్కూల్ పూర్వ విద్యార్థులు అయిన క్రీడాకారులు డి. సీతయ్య లు ,ఛార్లెస్ పాల్ ,బి.రిషి నాయక్ విశేష ప్రతిభను కనబరిచారు. వీరిని అసోసియేషన్ కమిటీ వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఫిజిక ల్ డైరెక్టర్ వెంకయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బా ల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు కాకినాడ లో ఈనెల 30 వ తేదీ నుండి జరగనున్న పోటీలలో పాల్గొంటా రని ఫిజికల్ డైరెక్టర్ వెంకయ్య తెలిపారు.

## 'ఏపీలో పథకాలను తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నారు'



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటింటికి రేషన్ పంపిణీ విధానంపై కేరళ ప్రభుత్వం ఆసక్తి చూపింది. అందుకోసం రాష్ట్రంలో అమలు చేస్తున్న డోర్ టు డోర్ రేషన్ పంపిణీ పరిశీలనకు కేరళ మంత్రి జీఆర్ అనిల్ రాగా మంత్రి కొడాలి నాని వివరించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ, మిల్లింగ్, పంపిణీపై వివరాలను తెలుసుకున్న కేరళ మంత్రి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఇతర రాష్ట్రాలు ఆసక్తిగా గమనిస్తున్నాయన్నారు. ప్రజలకు ఏవిధంగా మేలు చేయొచ్చనే విషయం ఇతర రాష్ట్రాల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్‌కి వచ్చి చూసి వెళు_న్నారని చెప్పారు. ప్రజలకు సులభతరంగా సేవలు అందించే విషయం పై సహజంగా బయటి ప్రాంతాలకు వెళ్లి తెలుసుకుంటుంటామని, కానీ రాష్ట్రంలో జరుగుతున్న పథకాలను తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి రావడం చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.

## విశాఖ బీచ్ లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ స్ట్రోక్ డే




విశాఖపట్నం, అక్టోబర్ 29 (ప్రజాపాలన బ్యూరో ) :గుండెపోటు పై అవగాహన కల్పించేందుకు మెడీకవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సాగర తీరంలో హార్ట్ స్ట్రోక్ వాక్"ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ సభ్యులు, రాల్లా బల్లా ఇంటర్ నేషనల్ స్కూల్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గున్నారు. వరల్డ్ హార్ట్ స్ట్రోక్ డే వాక్ ఈ వాక్ ఆర్. కె. బీచ్ లో ఉన్న కాళీ మాత టెంపుల్ నుంచి వై.యం.సి.ఏ వరకువాక్ కొనసాగింది. వై. ఎం. సి వద్ద హార్ట్ స్ట్రోక్ వాక్ లో పాల్గున్న వారిని ఉద్దేశించి మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో వాస్కులార్ ఇంటర్వెన్షన్ డాక్టర్ శివ శంకర్ దలై మాట్లాతూ మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేక పోవడమే వల్లనే చిన్నవయసులోనే గుండెపోటు రావడానికి..కారణాలు అవుతున్నాయని అన్నారు. ఈ వాక్ లో డాక్టర్ కూన కోదండ రావు,మెడికవర్ సి. ఈ. వో. డాక్టర్. ఎం. భరత్, డాక్టర్ వినయ్ భూషణ్, డాక్టర్ అనిల్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి. వినోద్ కుమార్, డిజిటల్ మార్కెటింగ్ ఇంచార్జ్ అనూజా, రాల్లా బల్ల ప్రిన్సిపాల్ శుభ దలై, ఈవెంట్ మేనేజర్ కల్పన, డాక్టర్ మోహన్,డాక్టర్ వి. సుమెదా మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది, బీచ్ వాకర్స్ క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి మేధాపాత్కర్ మద్దతు



విశాఖపట్నం, అక్టోబర్ 29 (ప్రజాపాలన బ్యూరో ) విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి మేధాపాత్కర్ సంఘీభావం, మద్దతు తెలపనున్నారని ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు తెలిపారు. శుక్రవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ స్టోర్ జంక్షన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ శనివారం సాయంత్రం ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్ బహిరంగ సభ వినాయక నగర్ ఓపెన్ ఆడిటోరియంలో జరుగుతున్నదని అన్నారు.ఈనెల 31 వ తారీకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బహిరంగ సభ స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్నదని తెలిపారు.నవంబర్ 1 తారీఖున స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణార్థం విశాఖ నగరంలోని ఎ. వి. ఎన్ కళాశాల నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు విద్యార్థులు, యువకులు పాదయాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని విశాఖ ప్రజలకు పిలుపు నిచ్చారు.మనందరి కర్తవ్యం భావించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రామ్, గంధం వెంకట్రావు, కె. సత్యనారాయణ రావు, మురళి రాజు, వై. మస్తానప్ప, గణపతి రెడ్డి, వరసాల శ్రీనివాస్, విళ్ళ రామోహన్ కుమార్, డి వి రమణ రెడ్డి, సిహెచ్ సన్యాసిరావు, డి.సురేష్ బాబు ,ఉగ్రం, కామేశ్వరరావు, మహాలక్ష్మి నాయుడు, డేవిడ్, జగదీష్, బొడ్డు రమణ, అప్పలరాజు, రామ్ కుమార్, రాధాకృష్ణ, ఒప్పంద కార్మిక ప్రతినిధులు పి. శ్రీనివాసరాజు, కొవిరి అవతారం, తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసరాగా నిలుస్తున్న జన్ ధన్ పథకం..

(మొదటి పేజీ తరువాయి)

మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. జన్ ధన్‌లో భాగంగా అక్టోబర్ 2021 నాటికి 44 కోట్ల మంది లబ్దిదారులు చేరారని అన్నారు. అట్టడుగు వర్గాల వారికి ఈ జీరో అకౌంట్ సదుపాయం ఎంతగానో మేలు జరిగిందని, దీని ద్వారా ఎన్నో లాభాలు పొందారన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వ పథకాలు సామాన్యులకు చేరుతున్నాయా లేదా అనే సందేహాలు కలిగేవని, ప్రస్తుతం సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హులైన వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు లేకుండా కేంద్ర ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.

**బ్యాంకింగ్ సెక్టార్ పరిధిలోకి కోట్లమంది..**

కోట్లాదిమంది దేశ ప్రజలను బ్యాంకింగ్ సెక్టార్ పరిధిలోకి తీసుకొచ్చిన ఒకే ఒక్క వ్యవస్థ ఇది. అప్పటిదాకా బ్యాంకుల గురించి పెద్దగా తెలియని, పరిచయం లేని పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు కోట్లాదిమంది ఈ పథకం కింద జీరో బ్యాలెన్స్‌తో అకౌంట్లను ఓపెన్ చేసుకున్నారు.

# బాణాసంచాపై సుప్రీంకోర్టు నిషేధం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. బాణసంచా కాల్చడం వల్ల జరిగే నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలు, కళాశాలల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సుప్రీంకోర్టు పేర్కొంది. సుప్రీం కోర్టు పెట్రోలియం, Exposive భద్రత సంస్థ (పెసో) ఆర్డర్ కట్టుబడి ఒకవేళ ఒక బాణాసంచా కంపెనీ ల్కెసెన్సును రద్దు చేస్తామని హామీ చెప్పారు. కాలుష్యకారక బాణసంచా విక్రయాలు, వినియోగంపై గురువారం అంతకుముందు సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. నిషేధిత బాణసంచాపై నిషేధాన్ని అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో పాటు నిషేధిత బాణసంచా విక్రయదారులపై సీబీఐ విచారణకు ఆదేశించవచ్చని కోర్టు పేర్కొంది. బాణాసంచాపై నిషేధం ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ ఎం.ఆర్. షాతోపాటు జస్టిస్ ఎ.ఎస్. సుప్రీంకోర్టు ఆదేశాలను పూర్తిగా పాటించాలని తాము కోరుతున్నామని బోపన్న ధర్మాసనం స్పష్టం చేసింది. బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఏ పండుగకు లేదా ఏదైనా ప్రత్యేక మతానికి వ్యతిరేకం కాదని ధర్మాసనం పేర్కొంది. ప్రజల జీవించే హక్కును కాపాడేందుకే మేం ఇక్కడ కూర్చున్నాం.. కానీ పండుగల పేరుతో ప్రజల జీవితాలతో ఆడుకోవడం ఎవరికీ సాధ్యం కాదు అంటూ పేర్కొన్నారు.బాణాసంచా అమ్మకాలపై నిషేధాన్ని ఉల్లంఘించారనే వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ధర్మాసనం, బాణాసంచాపై నిషేధం విధిస్తూ ఇంతకుముందు ఉత్తర్వులు జారీ చేశామని అందుకు తగిన కారణాలను తెలిపామని పేర్కొంది. బాణాసంచా నిషేధంపై మా ఉత్తర్వు అమలులో ఉండేలా చూడాలని విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ఉత్తర్వులు జారీ చేశామని జస్టిస్ ఎంఆర్ షా అన్నారు.

# గంజాయి మత్తుకు మూలమెక్కడ ?

గంజాయి సాగు నియంత్రణకు, యువత మత్తు, మాదకద్రవ్యాల వినియోగం పైపు వెళ్లకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు. గంజాయి సాగు కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు పండించడానికి అనువైన నేల మన్యంలో వుంది. వాణిజ్య పంటల వైపు గిరిజనులను మళ్లించేందుకు తొలిదశలో విత్తనాలు, మొక్కలు, పెట్టుబడులకు ఆర్థిక సహాయం, నీటి వసతి కల్పించాలి. హర్యానా, మహారాష్ట్ర, పంజాబ్, కర్నాటకలో పండించే స్ట్రాబెర్రీకి అనువుగా వున్న ఏజెన్సీలో స్ట్రాబెర్రీ... అలాగే యాపిల్, డ్రాగన్‌ఫ్రూట్ పంటలను ప్రోత్సహించాలి. ఒకప్పుడు మావోయిస్టులకు రక్షణ కవచంగా వున్న ఆంధ్రా, ఒడిశా సరిహద్దు (ఎఒబి) ప్రాంతం ఇప్పుడు గంజాయి సాగుకు అడ్డాగా ఎందుకు మారింది ? దేశ, విదేశాల్లో గంజాయి వ్యాపార విస్తరణకు విశాఖ కేంద్రంగా ఎలా తయారైంది ? తెలుగు రాష్ట్రాల్లోనూ, రాష్ట్రంలో రాజకీయ దుమారానికి గంజాయి సాధనం కావడంతో ఇప్పుడిది చర్చనీయాంశమైంది. దాదాపు పదిహేనేళ్ల క్రితం విశాఖ మన్యంలో సాగుగా లేని గంజాయి నేడు పది వేల ఎకరాలకు విస్తరించడానికి ప్రభుత్వాల పాపిష్టి విధానమే కారణం. గంజాయి సాగంతా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జరగడంతో వారివైపు గిరిజనులు ఆకర్షితులు కాకుండా, తొలుత ఆదాయం వైపు వీరి ఆలోచన మళ్లేలా గంజాయి సాగు పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించాయి. ప్రస్తుతం మావోయిస్టు ప్రాబల్యం మన్యంలో కాస్త తగ్గినా, గంజాయి సాగును నియంత్రించే చర్యలు చేపట్టడంలేదు. ఈ వికృత వ్యూహం ఫలితంగానే విశాఖ మన్యంలోని 11 మండలాల్లో అరకు, అనంతగిరి మినహా ముంచంగిపుట్, పెదబయలు, దుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జి.కె వీధి, కొయ్యూరు మండలాల్లోని ఏఒబిలో దాదాపు వెయ్యి గ్రామాల్లోని పదివేల ఎకరాల్లో గంజాయి సాగవుతుంది. పదివేల ఎకరాల్లో సాగవుతున్న గంజాయి విలువ మార్కెట్లో రూ. రెండు వేల కోట్లకు పైగా వుంటుందని అధికారులు భావిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సాగవుతున్న గంజాయిని ధ్వంసం చేయడానికి భద్రతాపరమైన ఇబ్బందులు, రవాణా సమస్యలున్నాయని పోలీసులు చెప్పుకుంటూ వస్తున్నారు. వాస్తవానికి గంజాయి సాగుతో గిరిజనులు పొందే లబ్ధి కంటే వివిధ రాజకీయ పలుకుబడి వున్న వ్యక్తులు, వ్యాపారులు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. మన్యంలో తిష్టవేసి, మార్కెట్‌లో గిరాకీ వున్న శీలావతి గంజాయి సాగు పట్ల మెళకువలు గిరిజనులకు నేర్పించి, రవాణాకు వారిని ఉపయోగించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ఇక్కడ కూడా



గిరిజనులను గంజాయి వ్యాపారులు మోసగిస్తున్నారు. సాంప్రదాయ వ్యవసాయ పంటల ద్వారా ఎకరాపై వచ్చే ఇరవై, ఇరవై ఐదు వేల రూపాయలకు అదనంగా మరో పది వేల రూపాయలు చెల్లించి మిగిలిన సొమ్మంతా తీసుకొని గంజాయి వ్యాపారులు లబ్ధి పొందుతున్నారు. ప్యాకెట్ల లోని గంజాయి దొరికిపోతుందని తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ, ఒడిశా తదితర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు ద్రవరూపంలో తయారు చేయించి బాటిళ్లలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్యాకెట్ల లోని గంజాయిని పసిగట్టి పట్టుకొనే డాబర్‌మెన్ తెగకు చెందిన కుక్కలను పోలీసులు రంగంలోకి దించితే వ్యాపారులు గంజాయిని ద్రవరూపంలో తయారుచేసి విక్రయించే ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నారు. గంజాయి కేసుల్లో అత్యధిక మంది గిరిజనులు పట్టుబడి జైళ్ల పాలవుతుండగా, వ్యాపారులు దొరక్కుండా లాభాలు సంపాదిస్తున్నారు. గంజాయి మత్తుకు యువత అలవాటు పడ్డమే కాదు. ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి లేని నిరుద్యోగులను రవాణాకు ఉపయోగించుకోవడంతో గంజాయి రవాణాలో వారు దొరికిపోతున్నారు. వాస్తవానికి గంజాయి సాగును నిర్మూలించే శక్తి సామర్థ్యాలు ప్రభుత్వానికీ, పోలీసులకూ లేక కాదు. మావోయిస్టుల ఏరివేతకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ డిజిపిలతో సమావేశమై సంయుక్త కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించిన ప్రభుత్వాలకు గంజాయి సాగు నిర్మూలన పెద్ద సమస్యే కాదు. అత్యంత ఆధునిక ఆయుధ సాంకేతిక పరిజ్ఞానం పుష్కలంగా వున్న పోలీసులు తలచుకుంటే గంటల్లో సాగును ధ్వంసం చేయగలరు. ఒక దశలో శాటిలైట్ ఇమేజ్, డ్రోన్లు ఉపయోగించి గంజాయి సాగును ధ్వంసం చేయాలని పోలీసులు భావించారు. ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వకపోవడంతో రవాణా మార్గాల్లో గంజాయి రవాణా చేసిన వారిని పట్టుకోవడానికే పోలీసులు పరిమితమవుతున్నారు. గంజాయి సాగు, వ్యాపారాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా చూడకూడదు. దేశంలో నల్లమందు తరువాత అత్యధికంగా గంజాయికి అలవాటు పడుతున్నారు. దేశంలో గంజాయికి అలవాటుపడ్డవారు రెండున్నర కోట్ల మంది వుంటారని అంచనా. ఉత్తరప్రదేశ్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి వినియోగం అధికంగా వుంది. ఈ రాష్ట్రాలకు విశాఖ మన్యం నుంచి గంజాయి వివిధ మార్గాల్లో చేరుతుంది. తెలుగు రాష్ట్రాల్లో గంజాయికి అలవాటు పడ్డవారిలో ఇంజనీరింగ్, విశ్వవిద్యాలయ విద్యార్థులున్నట్లు అధికారుల విచారణలో బయటపడింది. అంతర్జాతీయ మాదకద్రవ్య నియంత్రణ మండలి (ఐఎన్‌సిబి) మూడేళ్ల క్రితం విడుదల చేసిన వార్షిక నివేదికలో గంజాయి లభ్యత భారతదేంలో ఎక్కువగా వుందని పేర్కొంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా విస్మరించ వీల్లేనిదిగా గుర్తించింది. మత్తుకు అలవాటు పడ్డ వ్యక్తుల మెదడు, నాడీ మండల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మత్తు వినియోగం పెరిగినకొద్దీ శరీరభాగాలపై దుష్ప్రభావం చూపి, చివరకు ప్రాణాంతకం అవుతుంది. విచక్షణ కోల్పోయి నేర ప్రవృత్తికి దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి ప్రమాదకరమైన గంజాయి పట్ల ప్రభుత్వాలు చురుకైన పాత్ర పోషించడం లేదు. గంజాయి సాగు నియంత్రణకు, యువత మత్తు, మాదకద్రవ్యాల వినియోగం పైపు వెళ్లకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు. గంజాయి సాగు కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు పండించడానికి అనువైన నేల మన్యంలో వుంది. వాణిజ్య పంటల వైపు గిరిజనులను మళ్లించేందుకు తొలిదశలో విత్తనాలు, మొక్కలు, పెట్టుబడులకు ఆర్థిక సహాయం, నీటి వసతి కల్పించాలి. హర్యానా, మహారాష్ట్ర, పంజాబ్, కర్నాటకలో పండించే స్ట్రాబెర్రీకి అనువుగా వున్న ఏజెన్సీలో స్ట్రాబెర్రీ... అలాగే యాపిల్, డ్రాగన్‌ఫ్రూట్ పంటలను ప్రోత్సహించాలి. సేంద్రీయ పద్ధతుల్లో లభ్యమవుతున్న గిరిజనుల అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులైన తేనె, చింతపండు, పసుపు, అల్లం, కాఫీ, క్యాబేజీ వంటి పలు పంటలను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలి. ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల సాగుకు, అటవీ వ్యవసాయోత్పత్తులు కొనుగోలుకు ప్రభుత్వం చొరవ చూపాలి. వ్యాపారులు, మధ్యవర్తుల పాత్ర లేకుండా ప్రభుత్వ ఏజెన్సీలు, జిసిసి, ఐటిడిఎ ద్వారా పంటలు కొనుగోలు చేయించి గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడే గంజాయి సాగు విరగడవుతుంది. సమాజ హితాన్ని, మానవాళి శ్రేయస్సును కోరుకొనేవారెవరైనా కాలం వెళ్లదీసే కబుర్లు ఆపి, గంజాయిని నివారించే చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడే ప్రయోజనం వుంటుంది. గంజాయి నిర్మూలనకు ప్రభుత్వపరంగా గ్రామ స్థాయిలో వున్న వ్యవస్థలన్నింటినీ ఉపయోగించుకొనే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. చిత్తశుద్ధితో నిర్మూలనకు కృషి చేయాలి.

# సమగ్ర శిక్ష సొసైటీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

బంటుమిల్లి అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా సమగ్ర శిక్ష సొసైటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ రీ సోర్సింగ్ ఉపాధ్యాయులు అందర్నీ పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ దేశ సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) ఇచ్చిన పిలుపు మేరకు బంటుమిల్లి తాసిల్దార్ కలగర గోపాలకృష్ణ కు మెమోరండం అందించారు ఈ సందర్భంగా జేఏసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అర్జ నాగబాబు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీవో ఎంఎస్ నెంబర్ 40 18 6 2021 ప్రకారం మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు టైం స్కేల్ తో పాటు డి ఏ చెల్లించాలని చట్ట ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల కు వర్తించే అన్ని సదుపాయాలు అమలు చేయాలని కోరారు కోవిడ్ సమయంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా



ఎక్స్గ్రేషియా చెల్లించాలని మరియు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని హెల్త్కార్డులు ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన ఉద్యోగులు ఎటువంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్డ్ అవుతున్నారని గ్రాట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మరియు ఉన్నతాధికారులు మా సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని మిక్కిలి ప్రార్థించు చున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజు ఐ ఈ ఆర్ టి, బి రమాదేవి సి ఆర్ పి, కె పద్మరాజు ఎం ఐ ఎస్, వి కనకదుర్గ ఆపరేటర్ ,సిహెచ్ బుజ్జి సి ఆర్ పి, వి ఎస్ రాజు సి ఆర్ పి లు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: సమగ్ర శిక్ష ఉద్యోగులు





కావలి అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా సమగ్ర శిక్ష సొసైటీలో పని చేస్తున్న కాంట్రాక్టర్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆర్డిఓ , ఎం. ఈ. ఓ లకు వినతిపత్రం అందజేశారు. డిపిఎఓ సంతోసమ్మ మాట్లాడుతూ కాంట్రాక్టర్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగక్ భద్రత కల్పించి సమాన వేతనం కల్పించాలని కోరారు. జి.ఓ.ఎం .ఎస్ నెం 40 ప్రకారం టైం స్కెల్ అమలు చేయాలని , చట్టప్రకారం డి.ఏ చెల్లించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సూచించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు. సి.ఆర్.పి లు రామారావు ,శీనయ్య ,మాధవరావు ,మంజుభార్గవి ,దేవసానమ్మ ,సావిత్రి ,శ్యామల ,జాన్ ,బుజ్జమ్మ ,నాగలక్ష్మి ,శేషయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ను కలసిన పోచిన



కావలి అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ పట్టాన్ ముంతాజీ బేగం శుక్రవారం నెల్లూరు కి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కావలి నియోజకవర్గ దివ్యాంగ అధ్యక్షుడు పోచిన వెంకట్రావు కలసి దివ్యంగుల సమస్యలను వివరించారు.

## వైసిపి యువ నేత కరణం వెంకటేష్ జన్మదినం సందర్భంగా,వృద్ధాశ్రమంలో అన్నదానం

### స్వయంగా వడ్డించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి డా.అమృత పాణి





చీరాల(ఒంగోలు) అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం తనయుడు,వైఎస్ఆర్ సిపి నాయకుడు కరణం వెంకటేష్ జన్మదినం సందర్భంగా, వైఎస్సార్ యండియు ఆపరేటర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కోటయ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా, వైఎస్సార్ సీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వయంగా డా.అమృతపాణి వడ్డించడం ప్రత్యేకతను సంతరించుకోవడంతోపాటు, వైసిపినాయకులు,కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షికేర్ హాస్పిటల్ ఎండీ.డా.తాడివలసదేవరాజ్,గోసాలఅశోక్,దేవరపల్లి నరేష్,వైయస్సార్ ఎం డి యు యూనియన్అసోసియేషన్ చీరాలప్రెసిడెంట్ మొగిలి శ్రీనివాస రావు,వైస్ప్రెసిడెంట్ గొర్ల. నాగరాజ్యాదవ్, సెక్రెటరీ వై.సుబ్రహ్మణ్యం,జాయింట్ సెక్రటరీ టి.అశోక్, ట్రెజరర్ కుంచాల రత్నారెడ్డి,కమిటీ సభ్యులు కట్టా శ్రీను, పేర్ల రమేష్, కరిముల్లా, రవి కిరణ్, మణి, గిద్యోను పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా రహదారి భద్రతా కమీటీ సభ్యుడు గా మజ్జి అప్పారావు




గుంటూరు, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: విజయనగరం జిల్లా లో పార్లమెంట్ సభ్యుడు చైర్మన్ గా వ్యవహరించే రహదారి భద్రతా కమీటీ లో మజ్జి అప్పారావు ని సభ్యుడు గా చైర్మన్ నియమించడం జరిగినది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో పార్లమెంట్ సభ్యుడు చైర్మన్ గా జిల్లా రహదారి భద్రతా కమీటీ లు వేయడానికి జి. ఓ జారీ చేశారు ఆ జి. ఓ లో యన్. జి. ఓ సంస్థల ప్రతినిధులకు సభ్యులు గా అవకాశం ఉంటుంది, ఐతే 2014 నుండి రహదారి భద్రతా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించే రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ తమ ప్రాంతీయ కార్యాలయంన్ని విజయనగరం జిల్లా లో కూడా ఏర్పాటు చేసుకుని ప్రజల్లో రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై అవగాహన కోసం ప్రాంతీయ కమిటీ నియమించింది. విజయనగరం జిల్లా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షుడు గా మజ్జి అప్పారావు ని నియమించారు. ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే సహాయం అందించాలి అటువంటి వారికి ఐదు వేల రూపాయలు నగదు మరియూ ప్రశంసా పత్రాన్ని అందించే పథకం పై విస్తృతంగా ప్రచారం చేయాలి అని కేంద్ర ప్రభుత్వం తెలిపిన మీదట రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షుడు మజ్జి అప్పారావు విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లన చ0ద్రశేఖర్ ని భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమము నిర్వహించిన మీదట మజ్జి అప్పారావు కి విజయనగరం జిల్లా రహదారి భద్రతా కమీటీ లో అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా మజ్జి అప్పారావు మాట్లాడుతూ విజయనగరం పార్లమెంట్ సభ్యులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ తరుపున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన చేసి పార్లమెంట్ సభ్యులు కి మంచి పేరు తీసుకువస్తాము అని అన్నారు. రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ కి ధన్యవాదాలు తెలిపారు.

## చిన్న నాటి నుండే నైతిక విలువలు పెంపొందించుకోవాలి - నాబార్డు జిల్లా అధికారి వి.వెంకట రమణ



చీరాల(ఒంగోలు) అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : మన సంస్కృతి ఘనతగాంచిందని, మన భారతీయ సంస్కృతి భవ్యమైంది, దివ్యమైందని,ఇందులో నైతిక విలువలు, నాగరికత విశిష్టతని చాటిచెబుతాయని, నాబార్డు జిల్లా అధికారి వి.వెంకట రమణ అన్నారు.జాతీయ నిఘా వారోత్సవాలను (అక్టోబర్ 26-నవంబర్ 1) పురస్కరించుకుని, పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూలు లో విద్యార్థులకు, వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయా లలో, మానవతా విలువలు వెల్లివిరిసి ప్రతిబింబిస్తాయని, అవి జాతి ఔన్నత్యానికి ఆసరాయై, అద్దంపడతాయన్నారు. మానవునిలో మార్పును తీసుకొచ్చే మంచిని పెంచుతూ,పంచుతూ, ఆదర్శంగా జీవించాలని అన్నారు.విద్యార్థుల చేత అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎం కె.శ్రీనివాసులు, ప్రొటెక్ట్ సంస్థ డైరెక్టర్ శవనం చంద్రా రెడ్డి ,జి.ఏలియా, మంత్రి కృష్ణ మోహన్, పవని భాను చంద్ర మూర్తి ,శివ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాలను కలిపేసి పోటీ చేయండి: కేసీఆర్ కు పేర్ని నాని సలహా



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో కూడా టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయాలని తమను కోరుతున్నారంటూ ఇటీవల తెలంగాణ సీఎం కేసీఆర్ ప్లీనరీలో వెల్లడించడం తెలిసిందే. దీనిపై ఏపీ మంత్రి పేర్ని నాని తనదైన శైలిలో స్పందించారు. కేసీఆర్ పార్టీ పెడతామంటే తమకేమీ అభ్యంతరంలేదని అన్నారు. అయితే, "రెండు రాష్ట్రాల్లో పార్టీ ఎందుకు రెండు రాష్ట్రాలను కలిపేసి కేసీఆర్ పోటీ చేస్తే ఇంకా బాగుంటుంది" అని వ్యాఖ్యానించారు."దీనిపై తెలంగాణ మంత్రివర్గంతో కేసీఆర్ చర్చించాలి. రెండు రాష్ట్రాలను కలిపేందుకు ఓ తీర్మానం చేయాలి. ఈ అంశంలో సీఎం కేసీఆర్ ను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. అందరం కలిసి ఒకే రాష్ట్రంగా ఉండొచ్చు. ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలన్నది మా సీఎం అభిమతం కూడా. సమైక్య రాష్ట్రం అనేది తెలుగు వాళ్లకు అవసరం అని సీఎం జగన్ 2013లోనే చెప్పారు. ఈ రాష్ట్రాన్ని దుర్మార్గంగా విడగొట్టవద్దు అని ఆనాడే ఎలుగెత్తారు" అని వివరించారు.





## ఈపూరుపాలెంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు పంపిణీ

చీరాల(ఒంగోలు) అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాలమండలం,ఈపూరుపాలెం మార్కెట్ సెంటర్ లో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం తనయుడు,వైఎస్ఆర్ సిపి యువ నేత కరణం వెంకటేష్ జన్మదినం సందర్భంగా, ఈపూరుపాలెం వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో, కేక్ కటింగ్ జరిగింది. అనంతరం ఉపాధి హామీ జాబ్ కార్డులు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి ,చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస్ , వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు , కార్పొరేషన్ డైరక్టర్ గవిని శ్రీనివాస్ , శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజు,ఈపూరుపాలెం సీనియర్ నాయకులు దామర్ల శ్రీకృష్ణ ,దేవరపల్లి కుమార్ బాబు వైఎస్సార్సీపీ ఈపూ రుపాలెం గ్రామ కార్యదర్శి గుద్దంటి సుధాకర్,కొమ్మనబోయిన వీరయ్య, శీలం వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ , దేవరపల్లి నరేష్ ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ కరీం,ఆకురాతి సుబ్రహ్మణ్యం,దామర్ల రాఘవ, అవ్వారు కృష్ణ,బోయిన కేశవులు,గొర్ల వెంకటేశ్వర్లు,కుప్పం కుమార్, పొటేటి సుబ్బయ్య,గుమ్మడి చిన్న బాబు, షేక్ ఇస్మాయిల్,పఠాన్ బాజీ,జొన్నాదుల శివ,సంతోష్ శామ్యూల్ జాన్, బుజ్జి బాబు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరంలో 66 మందికి చికిత్సలు



పొన్నూరు, అక్టోబర్29 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు మండల పరిధి నండూరు గ్రామం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వైయస్సార్ కంటి వెలుగు పథకం కింద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైయస్సార్ కంటి వెలుగు పారామెడికల్ అధికారి జ్ఞాన సుందరరావు, వైద్య సిబ్బంది పాల్గొని 66 మంది కంటి రోగులను పరీక్షించి 22 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. 44 మంది కి కళ్ళజోళ్ళు తోపాటు మందుల పంపిణీ చేశారు. పారామెడికల్ అధికారి సుందరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఎంపికైన వారిని గుంటూరు శంకర వైద్యశాలకు తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 30, అక్టోబరు 2021

# సమవృద్ధితో వాతావరణ సమతుల్యత

ప్రపంచానికి ఇదొక విపత్సమయం. వాతావరణ మార్పు వల్ల కలిగే విషమ పర్యవసానాలను శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా ఎదుర్కొంటున్నామా? లేదు. ఈ విపత్తుపై పోరులో మానవాళి ఒక అంతిమ దశలో ఉంది. ఇప్పటికైనా చేపట్టే చర్యలపైనే మన సాఫల్య వైఫల్యాలు ఆధారపడి ఉన్నాయి. నిజానికి ఆవశ్యక కార్యాచరణకు సమయం మించిపోయింది కూడా! ఈ అవగాహనతోనే ప్రపంచనాయకులు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో గ్లాస్గో నగరంలో ఈ నెల 31 నుంచి నవంబర్ 12 వరకు జరగనున్న 26వ అంతర్జాతీయ వాతావరణ సదస్సు (కాప్ 26)లో పాల్గొనబోతున్నారు. భూమి ఉపరితలం అత్యంత వేగంగా వేడెక్కుతోందని, ఈ విపరీత పరిణామం అనూహ్య స్థాయిలో ఆందోళనకరంగా మారుతోందని వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వ కమిటీ (ఐపీసీసీ) ఇటీవల ఒక నివేదికలో హెచ్చరించింది. ఈ విపత్కర పరిణామాల గురించి శాస్త్రవేత్తలు ఇంకెంత మాత్రం మనకు చెప్పనవసరం లేదు. ఎందుకంటే వాతావరణ మార్పు వల్ల సంభవిస్తున్న ప్రాకృతిక విపత్తులు అనేకం మనకు నిత్యం అనుభవంలోకి వస్తున్నాయి. కొవిడ్ మహమ్మారి కారణంగా ఏడాది పాటు వాయిదా పడిన కాప్ 26 సదస్సు తన సొంత ఎజెండాను, పని తీరును సరిదిద్దుకోవలసి ఉంది. వాతావరణ మార్పుపై చర్చలు ఫలప్రదమవుతాయని చెప్పే పరిస్థితి లేదు. 'శీతోష్ణస్థితి మార్పులపై ఐక్యరాజ్యసమితి ముసాయిదా కన్వెన్షన్' (యుఎన్ఎఫ్‌సిసిసి) నిపుణులు సిద్ధం చేసిన చర్చాపత్రాలను చదివితే అవి మరో గ్రహానికి చెందినవారు రాసినట్టుగా ఉంటాయి! వాతావరణ మార్పుపై అంతర్జాతీయ చర్చలు దశాబ్దాలుగా జరుగుతున్నా వాటిలో నిజమైన పురోగతి లేదని చెప్పక తప్పదు. విపత్తును అదుపు చేసేందుకు అనేక కమిటీలు, సంస్థలు ఏర్పాటు చేసి నిధులు కేటాయించారు. అయినా సమస్య తీరకపోగా మరింతగా విషమిస్తోంది. కారణమేమిటి? వాస్తవాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడమే దీనికి కారణం. కనుకనే చర్చాపత్రాలు అర్థరహితంగా రూపొందుతున్నాయి. వాతావరణ మార్పుపై పోరులో తన నాయకత్వాన్ని రక్షించుకోవడమే కాప్ 26 ప్రధాన కర్తవ్యం కావాలి. శాస్త్రవేత్తలు నిర్దేశించే చర్యల కార్యసాధకతలో సంపన్న, పేదదేశాల ప్రజల విశ్వాసాన్ని పునర్నిర్మించాలి. ఇందుకు కార్యాచరణ ఎజెండా స్పష్టంగా ఉండి తీరాలి. రేపు కాదు, నేడే, ఈ క్షణాన చేపట్టవలసిన చర్యలకు ఆ ఎజెండా ప్రాధాన్యమివ్వాలి. ఇందుకు తొట్టతొలుత అంతు లేకుండా సాగుతున్న చర్చల ప్రక్రియకు స్వస్తి చెప్పాలి. ఇది, వాతావరణ చర్చలను ఐక్యరాజ్యసమితి పరిధినుంచి తొలగించడం గురించి కాదు. నిజానికి ఆ చర్చలు బహుముఖంగా జరగాలి. అంతర్జాతీయ సంస్థల ఆధ్వర్యంలోనే అవి జరిగి తీరాలి. సంక్షోభాన్ని పటిష్ఠంగా ఎదుర్కొనే కార్యాచరణను రూపొందించి తీరాలి. ఎవరు ఏమి సాధించాలి, ఎలా సాధించాలి అన్న అంశాలను స్పష్టంగా నిర్దేశించి తీరాలి. పర్యావరణ విధ్వంసానికి, భూమి వేడెక్కడానికి ఎక్కువగా కారణమవుతున్న దేశాలను అందుకు జవాబుదారులుగా చేయాలి. కాలుష్య నిరోధక చర్యలు చేపట్టేలా పేదదేశాలపై ఒత్తిడి చేయడాన్ని నిలిపివేయాలి. ఆ దేశాల అవసరాలను అర్థం చేసుకోవాలి. రెండోచర్య భూ ఉపరితల ఉష్ణోగ్రతను 1.5 డిగ్రీల సెల్సియస్ పరిధిలోనే ఉంచేందుకు 2030 సంవత్సరం లోగా కార్బన్ ఉద్గారాలను సగానికి తగ్గించేందుకు ఒక పటిష్ఠ కార్యచరణ ప్రణాళికను రూపొందించి అమలుపరచాలి. ముఖ్యంగా చైనా తన కార్బన్ ఉద్గారాలను కచ్చితంగా తగ్గించేలా శ్రద్ధ చూపవలసిన అవసరముంది. ప్రతి దేశమూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యాల సాధన విషయమై తమ ప్రణాళికను ఐక్యరాజ్యసమితికి సమర్పించాలని ప్యారిస్ ఒప్పందం నిర్దేశించింది. చారిత్రకంగా కార్బన్ ఉద్గారాల ప్రస్తావనను తొలగించినందున ఆ ఒప్పందం సంపన్న దేశాల ప్రశంసలు అందుకుంది. పేదదేశాలకు నష్టపరిహారాల చెల్లింపు విషయాన్ని కూడా పట్టించుకోలేదు. సంపన్నదేశాలకే అది ఎక్కువ అనుకూలంగా ఉందనేది స్పష్టం. పర్యావరణ కాలుష్యానికి ఎక్కువగా కారణమవుతున్న సంపన్నదేశాలు, ఆ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో పేదదేశాలు తమతో సమ బాధ్యత వహించాలన్న వైఖరితో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆదర్శప్రాయమైన, కార్యసాధకమైన ఒప్పందం ఎలా సాధ్యమవుతుంది? గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా ఉండేలా కాప్ 26 జాగ్రత్త వహించాల్సి ఉంది. వాస్తవమేమిటంటే కార్బన్ బడ్జెట్ (భూ ఉష్ణోగ్రతను నిర్దేశిత పరిమితి కంటే తక్కువగా ఉంచుతూ కార్బన్ ఉద్గారాలు ఏ స్థాయిలో ఉండాలో స్పష్టం చేసేవి)లను కొద్ది దేశాలు మాత్రమే నిర్దేశిస్తున్నాయి. అయితే పేదదేశాల అభివృద్ధి హక్కు ఎవరూ తిరస్కరించలేనిది. ఆ హక్కును పొందే క్రమంలో అవి నిర్దేశిత కార్బన్ బడ్జెటట్‌ను అధిగమించడం ఖాయం. పరస్పరాధారిత ప్రపంచంలో ఇది అన్నిదేశాలకు చిక్కులు సృష్టిస్తుంది. సంపన్నదేశాలు గతంలో చేసిన తప్పులను ఇప్పుడు భారత్ లాంటి దేశాలు చేయకూడదు. పేదదేశాలు తమ కార్బన్ ఉద్గారాలను తక్కువ స్థాయిలో ఉంచేందుకు సంపన్నదేశాలు వాటికి పూర్తి స్థాయిలో తోడ్పడవలసిన అవసరమున్నది. ఇది వాటి కర్తవ్యం కూడా. అలా కాకుండా కార్బన్ ఉద్గారాలు మితిమీరిపోతున్నాయని వర్ధమాన దేశాలను తప్పుపడితే దాని వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండబోదు. వాటికి అభివృద్ధే ముఖ్యమన్న వాస్తవాన్ని కాప్ 26 గుర్తించి తీరాలి. వాతావరణ మార్పుపై పోరులో పేదదేశాలను పూర్తిస్థాయిలో భాగస్వాములను చేయడం ఎలా సాధ్యం? వాటికి ఆర్థికవనరులు సమకూర్చాలి. ఇది పారదర్శకంగా, గణనీయమైన స్థాయిలో జరగాలి. అప్పుడు మాత్రమే సంపన్నదేశాల ఎజెండాను పేదదేశాలు విశ్వసిస్తాయి. ఆర్థికసహాయం మాటలకే పరిమితం కాకుండా పారదర్శకంగా ఆచరణలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాతావరణ మార్పును ఎదుర్కోవడంలో ప్రకృతి ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యమివ్వాలి. ప్రాకృతిక వ్యవస్థలు కార్బన్ ఉద్గారాలను అదుపుచేయడంలో విశేషంగా తోడ్పడుతాయి. పేదదేశాలలోని అడవులు మొదలైన సహజ సంపదల పరిరక్షణపై దృష్టిని కేంద్రీకరించాలి. అడవులు మొదలైనవి పేద ప్రజల జీవనాధారాలుగా ఉన్నాయన్న సత్యాన్ని విస్మరించకూడదు. మరి ఇందుకు అవసరమైన ఆర్థికసహాయాన్ని అందించేందుకు సంపన్నదేశాలు సిద్ధంగా ఉన్నాయా? ఈ ఆర్థిక అంశంపై సమగ్ర చర్చలు జరపాల్సిన అవసరాన్ని కాప్ 26 ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఈ ఆవశ్యక చర్చలు జరిగితేనే ఈ అంతర్జాతీయ వాతావరణ సదస్సు గతంలో జరిగిన వాటికంటే భిన్నంగా చరిత్రలో నిలిచిపోతుంది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలను కాదని బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించారు?

05.02.1938న షోలాపూర్‌లోని భారతీయ క్రైస్తవులను ఉద్దేశించి చేసిన ప్రసంగం సారాంశం 'జనతా', జ్ఞానోదయలో ప్రచురించబడింది. జనవరి 1938 లో షోలాపూర్‌లో క్రైస్తవులతో మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుడు మరియు క్రీస్తు అనే ఇద్దరు వ్యక్తులు మాత్రమే అతడిని ఆకర్షించగలిగారని తులనాత్మక మతం అధ్యయనం ద్వారా చెప్పగలనని ప్రకటించారు. ఇక్కడ డాక్టర్ అంబేద్కర్ ప్రసంగంలోని కొన్ని భాగాలు ఉన్నాయి.

మిషనరీలు అంటరానివారిని క్రైస్తవ మతంలోకి మార్చినప్పుడు తమ కర్తవ్యాన్ని పూర్తి చేసినట్లు భావిస్తారు. వారు తమ రాజకీయ హక్కులను చూసుకోరు. క్రైస్తవులలో ఇది పెద్ద తప్పు అని నేను భావిస్తున్నాను ఎందుకంటే వారు ఇప్పటివరకు రాజకీయాల్లోకి రాలేదు. రాజకీయ మద్దతు లేకుండా ఏ సంస్థ అయినా మనుగడ సాగించడం కష్టం. మేము, అంటరానివారు, అజ్ఞానులు మరియు నిరక్షరాస్యులు అయినప్పటికీ, మేము ఉద్యమంలో ఉన్నాము. అందుకే శాసనసభలో మాకు 15 సీట్లు ఉన్నాయి. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పొందుతున్నారు, ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయి. క్రైస్తవ విద్యార్థుల పరిస్థితి అలా ఉండదు. అంటరాని విద్యార్థి స్కాలర్‌షిప్ పొందినట్లయితే, అతని స్కాలర్‌షిప్ నిలిపివేయబడుతుంది, అయితే అతని ఆర్థిక స్థితి అలాగే ఉంటుంది. మీరు రాజకీయాల్లో ఉంటే, విషయాలు వ్యతిరేకించబడి ఉండేవి. "మీ సమాజంలో విద్యావంతులైన వందలాది మంది బాలురు మరియు బాలికలు మెట్రిక్యులేట్ చదివారు. చదువుకోని అంటరానివారిలా కాకుండా, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా దళిత క్రైస్తవులు ఆందోళన చేయడంలేదు. ఒకవేళ ఎవరైనా అమ్మాయి నర్సుగా మారినా లేదా ఏ అబ్బాయి అయినా టీచర్‌గా మారినట్లయితే వారు తమ సొంత వ్యవహారాల్లో పాలుపంచుకుంటారు కాని వారు ప్రజా వ్యవహారాల్లో పాలుపంచుకోరు. గుమాస్తాలు, అధికారులు కూడా తమ పనిలో నిమగ్నమై సామాజిక అన్యాయాన్ని పట్టించుకోరు. క్రైస్తవ సమాజంలో ఎంతమంది విద్యావంతులు, జిల్లా న్యాయమూర్తులు లేదా న్యాయాధికారులు ఉన్నారు? నేను మీకు చెప్తున్నాను, రాజకీయాల పట్ల మీ నిర్లక్ష్యం కారణంగా మీ హక్కుల కోసం పోరాటం గురించి మాట్లాడటానికి ఎవరూ లేరు.

బాబాసాహెబ్ హిందూ మతాన్ని త్యజించినప్పటికీ, అతనికి ఇస్లాం మరియు క్రైస్తవ మతం పట్ల ప్రత్యేక అభిమానం లేదు మరియు వారి లోపాలను వెంటనే ఎత్తి చూపారు.

బాబాసాహెబ్‌ను అతని రచనల నుండి ప్రజలు మరచిపోయే ప్రధాన విషయం ఏమిటంటే, అతను ఒక స్థూల జాతీయ వాది మరియు నిజానికి భారతదేశాన్ని ఒక ప్రాచీన అస్తిత్వంగా విశ్వసించేవాడు. సాధారణ అబ్రహాం మతాలైన క్రైస్తవం మరియు ఇస్లాం మతంలో లౌకికవాదం మరియు సోదరభావాన్ని కలిగి లేవు, ఎందుకంటే వారు అబ్రహాం సంతానం కాని అనుచరులను తమ తోటి బంధువులుగా పరిగణించలేదు. అబ్రహం కాని సహచరులు పాలించే దేశాన్ని తమ స్వంత దేశంగా పరిగణించరు. క్రైస్తవ మతం కోసం, వారు సమానత్వాన్ని ప్రబోధించినప్పటికీ, రాజకీయ వాతావరణంలో అది వ్యర్థమని, క్రైస్తవ మతం ఏదైనా సామాజిక ఉద్యమాన్ని ప్రభావితం చేయడానికి అసంబద్ధం కాదని డాక్టర్ అంబేద్కర్ తన వైఖరిని స్పష్టంగా చెప్పాడు. మిషనరీలు సమానత్వం పేరుతో మతమార్పిడుల గురించి ఆలోచించి, ఒక వ్యక్తిని అపరాధం నుండి రక్షించినట్లు భావించి వదిలివేస్తారు. హిందూ మతం ప్రజలను కులతత్వంతో ఏవిధంగా విడదీస్తుందో, క్రైస్తవ, ఇస్లాం అర్యమతాలన్ని, అనార్య మతస్థులను విడదీస్తుంది.

ఫూలే థామస్ ఫెయిన్ రాసిన పుస్తకాలతో పాటు ది రైట్స్ ఆఫ్ మ్యాన్ అనే పుస్తకం ద్వారా, ప్రభావితమయ్యారు. ఆ పుస్తకపఠనం తర్వాతనే క్రైస్తవ మతం స్వీకరించ కూడదని, బాబాసాహెబ్ అంబేడ్కర్ గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే నిర్ణయం తీసుకున్నారు. సామాజిక దురాచారాలను ఎదుర్కోవడానికి ఏకైక పరిష్కారం మహిళలు మరియు అట్టడుగు కులాల సభ్యులకు జ్ఞానోదయం అని విశ్వసించారు.

హిందూ కులవ్యవస్థలోని వివిధ కులాల వారు ఇస్లాం క్రైస్తవం స్వీకరించిన కూడ కుల మూలాలు వదలడం లేదు. మహమ్మద్ ప్రవక్త యొక్క అత్యంత సన్నిహిత సహచరుడు అబూ బకర్ని అనుసరించిన వారు సున్నీలుగా, ప్రవక్త యొక్క బంధువు మరియు అల్లుడు అలీని అనుసరించిన వారు షియాలుగా విభజించుకున్నారు.

లిఅష్రాఫ్ ఇస్లాం సమూహం నాలుగు ఉప సమూహాలుగా విభజించబడింది:

(1) సయ్యద్‌లు ముహమ్మద్ వారసుల హోదా, కుమార్తె ఫైమా-అల్లుడు.

(2) షేక్‌లు: చీఫ్ ఆఫ్ అరబిక్. ప్రధానంగా అరబ్ వారసులు లేదా పర్షియన్ వలసదారులు కానీ కొంతమంది మతం మార్చుకున్న రాజపుత్రులు కూడ.

(3) పష్టున్లు, ఆఫ్ఘనిస్తాన్ మరియు వాయువ్య పాకిస్తాన్‌లోని పాష్టో మాట్లాడే తెగల సభ్యులు

(4) మొఘలులు, మొఘల్ సైన్యంతో భారతదేశంలోకి వచ్చిన టర్కిష్ మూలాలు ఉన్నవారు.

అష్రఫ్ కాని ముస్లిం కులాలు మూడు స్థాయిలలో ఉన్నాయి: ఆదిపత్య హిందూ కులాల నుండి, ముఖ్యంగా బ్రాహ్మణ, రాజ్‌పుత్‌ల నుండి మారిన వారు, షేక్ కులాలలో కలిసిపోలేదు. జూలాస్ వంటి చేతివృత్తుల కుల సమూహాలు, వాస్తవానికి నేత కార్మికులు, మరియు అత్యల్పంగా, మార్చబడిన అంటరానివారు, వారు తమ పాత వృత్తులను కొనసాగించారు.

భారత్, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్‌తో సహా దక్షిణ ఆసియాలోని ముస్లిం సంఘాలు మతపరమైన వర్గీకరణ వ్యవస్థను వర్తింపజేస్తాయి. [1] విదేశీ విజేతలు అష్రాఫ్

[2] అజ్లాఫ్: స్థానిక మతమార్పిడులలో భారతీయ కుల వ్యవస్థ కొనసాగింపు మధ్య జాతి విభజన ఫలితంగా ఇది అభివృద్ధి చెందింది.

[3 ] అష్రఫ్‌లు కాని వారు హిందూ మతం నుండి మారారు.

[4] పస్మాండాలలో అజ్లాఫ్ మరియు అర్జల్ ముస్లింలు ఉన్నారు. వృత్తి ద్వారా కూడా నిర్వచించబడ్డారు.

[5]బిరాదరి వ్యవస్థ అనేది పాకిస్తాన్‌లో సామాజిక స్తరీకరణ ఎలా వ్యక్తమవుతుందో, అలాగే కొంతవరకు భారతదేశంలో కూడా ఉంటుంది.

[6] అష్రఫిజం, సయ్యదిజం, జాటిజం, షరీఫిజం, బిరదరిజం మరియు క్వామ్ వ్యవస్థ దక్షిణాసియాలోని ముస్లింలలో కుల వ్యవస్థ యొక్క అంశాలు.

[7] "పాక్" స్వచ్ఛమైన,శుభ్రమైన మరియు "నాపాక్" మతపరంగా అపవిత్రమైన, అపరిశుభ్రమైన,కలుషితమైనవి, అవిశ్వాసులను సూచించడానికి కూడా ఉపయోగిస్తారు.

[8] దక్షిణ ఆసియా ముస్లింలలో కనుగొనబడింది.

[9] దక్షిణాసియా ముస్లిం కుల వ్యవస్థలో ఖండన్ రాజవంశం, నాసాబ్ రక్త సంబంధాలు.

హైందవంలో బ్రాహ్మణులు ఇస్లాంలో భట్ ముస్లింలుగా, క్షత్రియులు ఖాన్లు పఠాన్లుగా, రజకులు దోభీ ముస్లింగా, దేవాంగులు దూదేకుల నూర్ బాషీయులుగా, కసాయీలు -ఖురేషీలు నేతపనివారు అన్సారీలుగా, అత్తరోళ్ళు అత్తర సాయిబులుగా, కటికలోళ్ళు, కటిక సాయిబులుగా, షెడ్యూల్ కులాలలోని రెల్లి కులం వాళ్లు హలాల్ కోర్గా, లాల్ బేగిగా, కంసాలీలు సోనారులుగా, షెడ్యూల్ తెగలవారు రామ్ జానీలుగా ఉదాహరణలుగా చెప్పవచ్చు.

ఇస్లాం, క్రైస్తవంలో కులభావన ఎంత ఘాటుగా, లోతుగా, పటిష్టంగా ఉంటుందో కుల వ్యతిరేక భావన కనీస స్థాయిలో కూడా ఉండదు.లి

లిషెడ్యూల్ కులాల్లోని మాల, మాదిగలకు లూథరన్, బాప్టిస్ట్ చర్చీలుగా విడిపోయినప్పుడు బీసీలకు, ఆధిపత్య కులాలకు కులాల చర్చీలు ఎందుకు ఉండకూడదు? కేరళలో సవర్ణులకు అవర్ణులకు ఒకే చర్చిలో, ఒకవైపు సవర్ణులు మరొకవైపు అవర్ణులు కూర్చొని ప్రార్థనలు నిర్వహించడం లేదా? క్రైస్తవులకు, ఇస్లాం సోదరులకు కులం లేదు అనడం ఒక పెద్ద నాటకం. సిక్కులు, బౌద్ధులు సామాజిక పోరాటాలు చేస్తున్నట్లు ముస్లిమ్స్ క్రైస్తవులు పెద్ద ఎత్తున సామాజిక పోరాటాలు చేయడం లేకపోవడం వల్లనే సామాజిక మార్పు సాధ్యం కావడంలేదు. వాస్తవాలు గ్రహిస్తేనే, విజయవంతమైన పోరాటాలు చేయగలుగుతాం.

జై భీమ్! జై మూలనివాసి!! జై భారత్!!!

**బేతాళ సుదర్శనం,**
**ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా,లి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్.**

# బంగ్లా హిందువులకు బాసట!



బంగ్లాదేశ్‌లో హిందువులు పూజలు చేసుకోవడం నేరం అయిపోయింది. దుర్గామాతను ప్రతిష్టించి కొలిచే నవరాత్రులు కాలరాత్రులుగా మారాయి. అలంకరించిన మండపాలను, హిందువుల ఇళ్లను కూల్చివేసి, కాల్చివేస్తున్నాయి అక్కడి మతఛాందస శక్తులు. అత్యాచారాలు, హత్యలు సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మానవ హక్కుల సంఘాలు నోరువిప్పడం లేదు. హిందూమైనారిటీల హక్కులు, అవస్థలు ఎవరికీ పట్టడం లేదు. బంగ్లాదేశ్‌లోని 22 జిల్లాలలో ఇళ్ళు, గోదాములు, గడ్డివాములు, పశువులూ మంటల్లో కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం అధికారికంగా చెబుతున్న లెక్కలకు మించి నష్టం వాటిల్లింది. అప్పటికే కొద్దికాలంగా పథకం ప్రకారం హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, వారి ఆస్తులకు నష్టం చేయడం, దాడులతో భయపెట్టడం వంటివి జరిగాయి. ఇటీవల భారత ప్రధాని నరేంద్రమోదీ బంగ్లాదేశ్‌లో పర్యటించిన సందర్భంగానూ అక్కడి హిందువులపై దాడి జరిగింది. దేవాలయాలను ధ్వంసం చేశారు, కొందరిని హత్య చేశారు. ఖురాన్‌కు అవమానం జరిగినట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఒక వీడియో ఆధారంగా అల్లర్లకు దిగటం అరాచకం. నిత్యం ఇలా ఏదో సాకుతో దాడులకు పాల్పడడం ముస్లిం ఛాందసవాదులకు అలవాటుగా మారింది. హిందువుల వ్యాపారాలు దెబ్బతీయడం, దుకాణాలను లూటీ చేయడం, తగలబెట్ట డం పరిపాటి. ఈ ఘోర పరిణామాలు చూసి ప్రముఖ రచయిత్రి తస్లిమా నస్రీన్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితి తీవ్రతకు అద్దంపడతాయి. 'అది బంగ్లాదేశ్ కాదు.. జిహాదిస్థాన్. మదర్సాలలో పిల్లలకు మత విద్వేషం నూరిపోస్తున్నారు. హిందువులను, బౌద్ధులను కనీసం మనుషుల్లాగా చూడటం లేదు. గత ప్రధానమంత్రులలాగానే షేక్ హసీనా కూడా మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు" అని అన్నారామె. బేగంగంజ్ అనే ఒక పట్టణంలో ఇటీవల ఒక శుక్రవారం ప్రార్థనలు ముగిసిన వెంటనే అల్లరిమూకలు మండపంలోకి చొరబడి దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఆలయ కమిటీ సభ్యుడిని కత్తులతో పొడిచి హత్య చేశారు, అక్కడే ఉన్న కొంతమంది భక్తులను చంపేసి పక్కన ఉన్న చెరువులో పడవేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ మారణహోమాన్ని ఆపాల్సిందిపోయి చోద్యం చూస్తూ ఉండిపోయింది. వాస్తవానికి 1947లో భారతదేశం మత ప్రాతిపదికన రెండుగా విడిపోయినప్పటినుంచి ఇటు పాకిస్తాన్, అటు బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. వారి జీవన హక్కులను అల్లరిమూకలు అన్యాయంగా, అకారణంగా కాలరాస్తున్నాయి. 1947-1950 మధ్యలో బంగ్లాదేశ్ ప్రాంతంలో అధికారిక అంచనాల ప్రకారం 20లక్షలమంది హిందువులు హత్యకు గురయ్యారు. యాభైలక్షలమంది హిందూ శరణార్థులు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని భారతదేశంలో తలదాచుకున్నారు. 1964-1971లో సైతం బంగ్లాదేశ్ ప్రాంతంలో అల్ప సంఖ్యాకులైన హిందువులపై మారణకాండ సాగింది. 1971 యుద్ధ సమయంలో లక్షలమంది హిందూ మహిళలు, పిల్లలు చంపబడ్డారు. పాకిస్థాన్ సైనికుల అఘాయిత్యాలకు, అత్యాచారాలకు గురై వేలాదిమంది ప్రాణాలను కోల్పోయారు. దురదృష్టం ఏమిటంటే, బంగ్లాదేశ్ వేరుపడిన తరువాత కూడా అక్కడి అల్పసంఖ్యాక హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దేశ విభజన కాలంలో పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లాదేశ్)లలో అధికసంఖ్యలో ఉన్నటువంటి హిందువులు నేడు అల్ప సంఖ్యాకులై జీవచ్ఛవాలుగా బతుకుతున్నారు. మతఛాందసమూకల చేతిలో నరకం అనుభవిస్తున్నారు. దాడులు ఇలాగే కొనసాగితే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో 8 శాతంగా ఉన్న హిందువుల మనుగడ ప్రశ్నార్థకమే! 2050 నాటికి ఈ 8 శాతం సున్నాకి చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మారణహోమంపై విశ్వహిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. హిందువులపై దాడులను నిలువరించాలనీ, ఈ ఘటనపై అంతర్జాతీయ స్థాయి పరిశీలనాకమిటీ, నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయాలని పేర్కొంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఉగ్రదాడులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి మానవ హక్కులను కాపాడవలసిందిగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌ను విహెచ్‌పి కోరింది. హిందువుల ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్న ఉగ్రవాదులను గుర్తించి చట్టం ప్రకారం శిక్షించి, బంగ్లాదేశీ హిందువుల జీవన హక్కును కాపాడాలని కోరుతోంది. హిందువులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను ప్రతి మానవతావాది కులమతాలకు అతీతంగా ఖండించాలి. ఓటు బ్యాంకు రాజకీయాలకు తావు లేకుండా మత స్వేచ్ఛను గౌరవించాలి.

# నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్






నందిగామ అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అ ధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎ క్స్ అఫీషియో సభ్యునిగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ,ఈ స మావేశంలో 135 అంశాలతో కూడిన అజెండాను కౌ న్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నందిగామ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ,అందులో భాగంగానే పెద్ద ఎత్తున ని ధులు కేటాయించి పట్టణ పరిధిలోని 20 వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలతో పాటు మౌలిక సదు పాయాల కల్పనకు నిధులను మంజూరు చేశామన్నా రు. అదేవిధంగా పట్టణంలోని గాంధీ సెంటర్ అభివృ ద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ,మాస్టర్ ప్లా న్ కు అనుగుణంగా గాంధీ సెంటర్లో జంక్షన్ ఏర్పాటు చేసి డివైడర్ ,సెంట్రల్ లైటింగ్ ,గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ,అందులో భాగం గానే అక్కడి విగ్రహాలన్నింటిని ఒక పక్కకు ఏర్పాటు చేసి విగ్రహాలకు కూడా ప్రత్యేకంగా ఆకర్షణీయమైన గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేస్తామన్నారు ,అదే విధంగా పట్టణంలోని ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎం రోడ్డు వెడల్పుతో పాటు పట్టణం లో ని అన్ని ప్రధాన రహదారులలో డివైడర్ వ్యవస్థను ఏ ర్పాటు చేస్తామన్నారు ,ప్రజలకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా రాబోయే 30 సంవత్సరాల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని నందిగామ పట్టణ అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా నందిగామ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు నిర్వహించడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి తాత్కాలికంగా మధి ర రోడ్ లో గల మహిళా పాలిటెక్నిక్ భవనానికి మర మ్మతులు నిర్వహించి ఆధునీకరించడం జరిగిందని ,ఈ నెల 2వ తేదీన సెంట్రల్ కమిటీ ఆఖరి పరిశీలనకు వస్తున్నారని కౌన్సిల్ సభ్యులు కూడా భవనాన్ని పరి శీలించాలని శాసనసభ్యుడు సూచించారు ,అదేవి ధం గా త్వరలోనే కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించడం జరుగుతుం దన్నారు ,అదేవిధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు కూడా నిధులను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ చైర్మన్ ,వైస్ చైర్మన్ లు ,కమిష నర్ ,కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యులు ,ఏఈ మరి యు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంట సిటిజన్ ఔట్ రీచ్ తనిఖీ



కావలి, అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని తుమ్మలపెంటలో సిటిజన్ ఔట్‌రీచ్ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. ప్రతినెల చివరి శుక్ర, శనివారాల్లో రెండు రోజులు ఈకార్యక్రమం జరుగుతుందని ఈరెండు రోజుల పాటు గ్రామ సచివాలయ సిబ్బంది అందరు వాలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు చెప్పాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్‌డిఓ శీనానాయక్, డిఎల్‌పిఓ రమేష్, ఎంపిడిఓ వెంకట సుబ్బారావు, ఏపిఎం కాంతారావు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ కార్యకర్త ఆదాం హఠాత్ మరణం



పొన్నూరు, అక్టోబర్29 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు మండలం పరిధి బ్రాహ్మణకోడూరు %ాజ% కాలనీ లొ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మన్నవ ఆదాం (56సం ") ఆకస్మిక మృతి చెందటం వలన శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు పొన్నూరు %వీ్రా% భవనం పద్మలీల బ్రాహ్మణ కోడూరు లో వారి స్వగృహం నందు ఆదాము కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. తమ కుటుంబానికి అండగా కిలారి రోశయ్య , వైయస్సార్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ కోడూరు కో ఆప్షన్ సభ్యులు (%వీూజ%) షేక్ పఠాన్ మస్తాన్, షరీఫ్ వై ఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు డాక్టర్ సాంబశివరావు, సౌపాటి ప్రేమ్ కుమార్, దేవరపల్లి దావీదు తదితర పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు గా పదోన్నతి పొందిన వారికి నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మొండితో క జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 39 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో అంగ న్వాడీ ఆయాలుగా సుదీర్ఘ కాలం పని చేసి అంగన్వా డీ టీచర్ గా పదోన్నతి పొందిన వారికి ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు నియామక పత్రాలు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అం గనవాడి ఆయాలు సుదీర్ఘ కాలం పని చేసి అర్హత క లిగిన వారికి అంగన్వాడీ టీచర్ లుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పదోన్నతి కల్పి స్తుందని తెలిపారు ,అందులో భాగంగానే నందిగామ రూరల్ పరిధిలో ఇద్దరికీ ,చందర్లపాడు రూరల్ పరి ధి లో ముగ్గురికి ,నందిగామ టౌన్ పరిధిలో ఒకరికి అంగ న్వాడీ టీచర్లు గా పదోన్నతి లభించిందన్నారు. ఈ కా ర్యక్రమంలో సిపిడి ఓ భార్గవి ,సూపర్వైజర్లు తదిత రులు పాల్గొన్నారు.

## కరోన కట్టడిలో అందరూ భాగస్వాములు అవ్వాలి: సర్పంచ్ వంగురి ప్రసాద్



జి.కొండూరు అక్టోబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మం డలం కోడూరు గ్రామంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆ దేశాల మేరకు గ్రామంలో కరోన కట్టడికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని కోడూరు సర్పం చ్ వంగురి ప్రసాద్ అన్నారు, ఈ మేరకు శుక్రవారం కోడూరు పంచాయతీ ఆఫీస్ నందు కరోనా అరికట్ట డానికి ఆయుర్వేద మందును సర్పంచి వంగూరి ప్ర సాద్ చేతులమీదగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్లటూరు ఆయుర్వేద డాక్టర్ వాణి, కోడూరుఎ ఎన్ ఎం జ్యోతి సచివాలయ సిబ్బంది మ రియు వాలంటరీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొల్లాపల్లి భూ అక్రమాల లో ఎమ్మెల్యే బొల్లా పాత్ర

### టిడిపి నేత జీవి ఆంజనేయులు ఆరోపణ..



గుంటూరు. అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: బొల్లాపల్లి భూముల అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలని నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు డిమాండ్ చేశారు. వినుకొండ లోని తన కార్యాలయంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు బొల్లాపల్లిలో అసైన్డ్ భూములకు పాస్ పుస్తకాలు ఇచ్చి కోట్లు దోచుకున్నారు అని ఆరోపించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మార్వో ను అడ్డం పెట్టుకొని దాదాపు పది కోట్లకు పైగా వసూలు చేశారని చెప్పారు. ఒక్కొక్క పాస్ పుస్తకానికి పది వేల రూపాయల చొప్పున ఏడు వేలకు పైగా పాసు పుస్తకాలు మంజూరు చేశారని అన్నారు. చుక్కల భూములు, పోరంబోకు ప్రభుత్వ భూములకు అడ్డగోలుగా తనకు కావలసిన వారికి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఈపాస్ పుస్తకాలతో బ్యాంకులను కూడా మోసం చేసి లోన్ ల రూపంలో డబ్బులు కాజేశారు అన్నారు. బొల్లాపల్లి మండలం లో అటవీ భూములకు కూడా పాసుపుస్తకాలు ఇచ్చారు అని చెప్పారు. ఈ మండలంలో పేదలైన ఎస్సీ ఎస్టీలు అధికంగా నివసిస్తున్నారని వివరించారు. అధికారం రాకముందు ఇదే బ్రహ్మనాయుడు పేదలకు సమగ్ర సర్వే చేసి రైతు హక్కు పత్రాలు ఇస్తామని వెల్లడించి దోపిడీకి తెర తీయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇకపై ఎమ్మెల్యే బొల్లా బొల్లాపల్లి లో తిరిగే పరిస్థితి లేదని అన్నారు. పేద రైతుల దగ్గర పాసుపుస్తకాల కు వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే ఎమ్మెల్యే బొల్లాను చొక్కా ఊడదీసి కొడతారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే అవినీతికి భూములను స్వాహా చేస్తున్నారని అన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి రంగనాథ్ రాజ్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇల్లు కాలనీలు ఆయనకు కనిపించకపోవడం విడ్డూరమని అన్నారు. వినుకొండ కు వస్తే తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన కాలనీలను మీ ఎమ్మెల్యే బొల్లా చూపిస్తారు అని అన్నారు. టిడిపి ప్రభుత్వం 5 సెంట్లు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించిందని అన్నారు. పట్టణాలలో పేదలకు కాలనీలు నిర్మించి మహానగరాలుగా మార్చామని అన్నారు. ఈ ప్రస్తుత ప్రభుత్వం పట్టణానికి 7 కిలోమీటర్ల దూరంలో సెంటు భూమి ఇచ్చి పేదలను దగా చేశారని విమర్శించారు. ఈ భూ పంపిణీలో కూడా ఎమ్మెల్యే బొల్లా 18 కోట్లు కాజేశారని చెప్పారు. తాను గాని నా కుటుంబ సభ్యులైన బావమరిది అయినా గాని ప్రభుత్వ భూమిని కానీ ఆక్రమించుకొని ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. బొల్లాపల్లి భూ అక్రమాలపై ఎమ్మెల్యే బొల్లా పై ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.

## సెయింట్ ఆన్స్‌లో మెగా క్విజ్ కాంపిటేషన్ - 2021




చీరాల(ఒంగోలు) అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల సెయింట్ ఆన్స కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, భజరంగ్ ఫౌండేషన్ వారి మెగా క్విజ్ కాంపిటేషన్ – 2021, నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు లు, సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలోని సెయింట్ ఆన్స్ లిటరరీ క్లబ్ ఆధ్వర్యములో ఇంట్రా కాలేజ్ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బజరంగ్ ఫౌండేషన్ వారు స్పోన్స గా సేవలను అందించారని, పోటీలనురాజ గోపాల్‌వర్మ నిర్వహించారని తెలియజేశారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల నైపుణ్యాన్ని మరియు సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు తోడ్పడతాయని, ఇటువంటి పోటీలలో పాల్గొనటం వలన స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు. కళాశాలడైరెక్టర్ (అక్రిడిటేషన్స్) డా.సి.సుబ్బారావు మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులను అనేక కోణాల్లో ముందుకుతీసుకెళ్తుందని, అన్నింటా వారిని సమర్థులుగా తీర్చిదిద్దటమే కళాశాల ధ్యేయమని, నేటి పోటీలో అనేకమంది విద్యార్థులు పాల్గొని, వారి సత్తా చూపించటం ఆనందదాయకముగా ఉందని తెలిపారు. ఈ పోటీలలో జనరల్ నాలెడ్జి, కరెంట్ ఎఫైర్స్, కంప్యూటర్ పరిజ్ఞానము అంశాలను ఆధారముగా తీసుకొని, ప్రశ్నలను ఇవ్వటం జరిగినదని తెలిపారు. జట్టుకు 3గురు విద్యార్థుల చొప్పున 180 జట్టులు, వారి ప్రతిభను చాటారని తెలిపారు. ప్రతిభ ప్రదర్శించిన మెదటి రెండు జట్టులను విజేతలు జయశ్రావణి, పి.మమత, కె. బిందుల మొదటి స్థానములో, వై.లహరి, అఖిల, ప్రహర్షితల టీమ్ రెండవ స్థానములో ఎంపిక కాగా వారికి బహుమతులను అందజేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, ధృవీకరణ పత్రాలను అందజేయటం జరిగిందని తెలిపారు. పోటీలలో విజేతలు గా నిలచిన రెండు జట్టులను, విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని, లిటరరి క్లబ్ కన్వీనర్ డా.ఆర్.లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్ అవేర్ నెస్ కార్యక్రమం



గన్నవరం, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: గన్నవరం లో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. వరాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు దేశానికి వెన్నెముక లాంటి వారు అని చెడు వ్యసనాలకు బానిసలు అయి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలు మరియు వాటికి సంబంధించిన శిక్షలు వివరించారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ. యం.యస్.యన్. శాస్త్రి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. పద్మావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిబిఎస్‌లో ఉద్యోగం సాధన శిక్షణ తరగతులు



కావలి, అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి : డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వ్యక్తిత్వం వికాసం మరియు ఉద్యోగ సాధన శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ శరణ్య రామ్ మరియు దశరథ్ మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో ఇంజనీరింగ్ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాంకేతిక ఉద్యో గాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు గారు మాట్లాడుతూ విద్యార్థులకు 100 శాతం ఉద్యోగం లక్ష్యంగా అన్ని విధాలా నైపుణ్యాభివృద్ధి సాధించే విధంగా తయారు చేస్తున్నామని దీనిని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని లక్ష్యం సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, అధ్యాపకులు విద్యార్థులు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## డివిజన్ తెదేపా కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల సమావేశం



కావలి, అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం కావలి పట్టణ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వార్డు కమిటీల విషయంలో అందరూ నాయకులు కలిసికట్టుగా కమిటీలు ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలు రేపటి తెలుగుదేశం పార్టీ గెలుపుకి పునాదులని తెలిపారు. కావలి పట్టణంలోని కార్యకర్తలకు గాని నాయకులకు గానీ ఎటువంటి సమస్యలు ఉన్నా మన జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రకు కానీ తనకు కానీ తెలిపి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోజనం ప్యాకెట్లు పంపిణీ



కావలి, అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి : నెల్లూరు నగరానికి చెందిన కే .శ్రీనివాసరావు– లలిత దంపతుల కుమారుడైన కీ శే జై సాయిరాం భావన్ పేరు మీద కావలి పట్టణ పరిసర ప్రాంతమైన తుమ్మలపెంట గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కే శ్రీనివాసులు –యన్ సి లలిత దంపతులు వాళ్ళ కుమారుడు చనిపోయి కొన్ని సంవత్సరాలు గడిచినా, చనిపోయిన 29వ తేదీని పురస్కరించుకొని ప్రతి నెలా 29వ తారీఖున అనాథాశ్రమాలలో నిరుపేదలు ఉన్న ప్రదేశంలో అన్న దానాలు చేస్తున్నారన్నారు.

# వేలకు చేరుకున్న క్రిప్టో కరెన్సీ



దేశంలో క్రిప్టో ఇండస్ట్రీ వేగంగా విస్తరిస్తోంది. గ్లోబల్‌గా చూస్తే ఇండియాలోనే ఎక్కువ మంది క్రిప్టో ఇన్వెస్టర్లు ఉన్నారని అంచనా. దేశంలో 10 కోట్ల మంది క్రిప్టో ఓనర్లు ఉన్నారని బ్రోకర్ చూజర్ ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశంలో క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ల విలువ 6.6 బిలియన్ డాలర్ల ( రూ. 49,189 కోట్ల) కు చేరుకుంది. కిందటేడాది సెప్టెంబర్‌లో కేవలం 923 మిలియన్ డాలర్ల (రూ. 6,830 కోట్ల) ఇన్వెస్ట్‌మెంట్లు మాత్రమే జరిగేవి. స్టాక్ మార్కెట్ల కంటే క్రిప్టో ఇండస్ట్రీపై ఆసక్తి ఎక్కువయ్యింది. చాలా మందికి షేర్లు, బాండ్లు తెలియక పోయినా, బిట్‌కాయిన్ గురించి తెలుస్తోంది. అతిపెద్ద స్టాక్ బ్రోకరేజ్ కంపెనీ జెరోధా కస్టమర్ల కంటే క్రిప్టో ఎక్స్ఛేంజి కాయిన్ స్విచ్ కుబేర్ కస్టమర్లు ఎక్కువగా ఉండడం విశేషం. దేశంలో మొత్తం 15 క్రిప్టో ఎక్స్ఛేంజిలు గత రెండేళ్లలోనే పుట్టుకొచ్చాయి. ఇంతలా క్రిప్టో ఇండస్ట్రీపై ఆసక్తి పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. క్రిప్టో ఇండస్ట్రీ భారీగా విస్తరించడానికి ప్రధాన కారణం యువతే. 18?40 ఏళ్లు మధ్య వయసున్న వారు క్రిప్టో ట్రేడింగ్‌కు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. తక్కువ టైమ్‌లోనే పెద్ద మొత్తంలో రిటర్న్‌లు వస్తుండడం క్రిప్టో ట్రేడింగ్‌లో మెయిన్ అడ్వాంటేజ్. నష్టాలు కూడా అలానే వస్తాయి. కానీ, నష్టపోతే మన పెట్టిన డబ్బులు పోతాయి. అదే ప్రాఫిట్స్ వస్తే పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్ డబుల్, ట్రిపుల్ అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని క్రిప్టో కరెన్సీలు 1000 శాతానికి పైగా లాభాలను తక్కువ టైమ్‌లోనే ఇచ్చాయి. ఇది ఇన్వెస్టర్లను ముఖ్యంగా యువతను ఆకర్షిస్తోంది. బిట్‌కాయిన్, డోజ్‌కాయిన్, ఎథరమ్ వంటి ఫేమస్ కరెన్సీలతో పాటే రీసెంట్‌గా పాపులర్ అవుతున్న సొలానా, కార్డనో వంటి కరెన్సీలు కూడా గత కొన్ని సెషన్ల నుంచి భారీగా ర్యాలీ చేస్తున్నాయి. టీనేజర్లు తమ పేరెంట్స్ డిటైల్స్‌తో అకౌంట్లు ఓపెన్ చేసి క్రిప్టో ట్రేడింగ్ చేస్తున్నారు. క్రిప్టో ట్రేడింగ్ 24 గంటలూ ఉంటుంది. గ్లోబల్‌గా అన్ని దేశాల్లోని ఇన్వెస్టర్లు ఈ ట్రేడింగ్‌లో పాల్గొంటారు. దీంతో లిక్విడిటీ ఎక్కువగా ఉంటుంది. ఇది యువతను ఆకర్షిస్తోంది. రిస్క్ తీసుకోవడానికి బయపడని ఇన్వెస్టర్లు క్రిప్టోలో డబ్బులు పెడుతున్నారు.కొంతమంది భారీ లాభాలను చూడగా, మరికొంత మంది నష్టపోతున్నారు కూడా. అయినప్పటికీ క్రిప్టోలపై రోజు రోజుకీ ఆసక్తి పెరుగుతూనే ఉంది. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వంటి కొత్త ఇన్నొవేషన్లలో స్టార్టింగ్ స్టేజ్‌లోనే ఇన్వెస్ట్ చేయాలనే ఆలోచన పెరిగింది. ఇక ఫ్యూచర్‌లో వర్చువల్ కరెన్సీలే ఉంటాయనే అంచనాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రిప్టోలను ఆదరిస్తుండడంతో ఈ ఇండస్ట్రీ సస్టయిన్ అవుతుందనే నమ్మకం ఇన్వెస్టర్లకు కలుగుతోంది. సర్క్యులర్ను మార్చిన ఆర్బీఐ. ఈ ఏడాది మే నెలలో ఆర్‌బీఐ ఇచ్చిన సర్క్యులర్ క్రిప్టో ఇండస్ట్రీకి వరంలా మారింది. క్రిప్టో ట్రేడింగ్‌కు వ్యతిరేకంగా 2018 లో ఇచ్చిన ఆదేశాలను పాటించొద్దని ఈ ఏడాది మేలో ఆర్‌బీఐ బ్యాంకులను ఆదేశించింది. క్రిప్టో సెటిల్‌మెంట్స్‌ను అడ్డుకోవద్దని ప్రకటించింది. ఇది క్రిప్టో ఇండస్ట్రీకి పాజిటివ్ అంశం. ఆర్‌బీఐ ఇచ్చిన 2018 ఆదేశాలను 2020 లో సుప్రీం కోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి దేశంలో క్రిప్టో ఇండస్ట్రీ రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. క్రిప్టో ఎక్స్ఛేంజిల్లో ట్రేడింగ్ వాల్యూమ్స్ పెరుగుతున్నాయి. ప్రభుత్వానికి క్రిప్టోలను బ్యాన్ చేసే ఆలోచన లేదని, ఈ ఇండస్ట్రీపై రెగ్యులేషన్స్ పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం క్రిప్టో ట్రేడింగ్ లాభాల్లో 30 శాతం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్‌ను విధిస్తున్నారు. కాగా, ప్రభుత్వం కూడా డిజిటల్ కరెన్సీ బిల్లును తీసుకు రావాలని చూస్తోంది. డిజిటల్ రూపాయిని తెచ్చేందుకు సిద్ధమవుతుండడంతో ప్రభుత్వానికి వర్చువల్ కరెన్సీలను బ్యాన్ చేసే ఆలోచన లేదనే ఊహాగానాలు ఎక్కువవుతున్నాయి. దేశంలో క్రిప్టో మేనియాకు ఇదొక కారణం. క్రిప్టోల వైపు మరింత మందిని ఆకర్షించడానికి వజీర్‌ఎక్స్, కాయిన్‌స్విచ్ కుబేర్ వంటి ఎక్స్ఛేంజిలు బాలివుడ్ యాక్టర్లతో క్యాంపెయిన్ చేస్తున్నాయి. తమ ఫేవరేట్ యాక్టర్ క్రిప్టోల్లో ఇన్వెస్ట్ చేయమని చెబితే ఇన్వెస్టర్లకు కూడా క్రిప్టోలపై నమ్మకం కలుగుతుందని ఈ ఎక్స్ఛేంజిలు భావిస్తున్నాయి. అమితాబచ్చన్ వంటి సూపర్ స్టార్లు తమ సొంత నాన్ ఫంగిబుల్ టోకెన్ (ఎన్‌ఎఫ్‌టీ) లను విడుదల చేస్తుండడంతో క్రిప్టో క్రేజ్ మరింత పెరుగుతోంది. దేశీయ కాయిన్లయిన బోలీకాయిన్, విగారిలను బాలీవుడ్ యాక్టర్ సల్మాన్‌ఖాన్ ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. దేశంలో క్రిప్టో మేనియా స్టార్టయ్యింది. ఒకప్పుడు వర్చువల్ కరెన్సీలను చూసి బయపడిన వారే, ఇప్పుడు ఈ కరెన్సీల వైపు పరుగెడుతున్నారు. ముఖ్యంగా యువత రిస్క్ ఉన్నా తాము రెడీగా ఉన్నామంటోంది. దేశంలో క్రిప్టో ఓనర్లు 10 కోట్లకు పైనే ఉన్నారు. ఇది స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కంటే ఎక్కువ. తక్కువ టైములోనే భారీ లాభాలు వస్తుండడంతో పాటు, బ్లాక్ చెయిన్ టెక్నాలజీదే ఫ్యూచర్ అనే ఆలోచన ఇన్వెస్టర్లలో నెలకొంది. క్రిప్టో ఇండస్ట్రీ మరింత పెరుగుతుందనే అంచనాలు మరింతగా బలపడుతున్నాయి. తాజాగా 67 వేల డాలర్లను టచ్ చేసిన బిట్‌కాయిన్, భవిష్యత్‌లో లక్ష డాలర్లను టచ్ చేసిన ఆశ్చర్య పోవాల్సిన పనిలేదంటున్నారు కొంత మంది ఎనలిస్టులు. ఈ ఏడాది చివరికల్లా లక్ష డాలర్ల మార్క్‌ను ఈ క్రిప్టో కరెన్సీ టచ్ చేస్తుందని చెబుతున్నారు. యూఎస్‌లో బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌ను లాంచ్ చేశారు. దీంతో ఈ క్రిప్టోపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతోంది. ముఖ్యంగా చిన్న ఇన్వెస్టర్ల కంటే పెద్ద పెద్ద ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు బిట్‌కాయిన్‌పై ఎక్కువ పాజిటివ్‌గా ఉన్నారు. మరికొంత మంది ఎనలిస్టులు మాత్రం ఈ ఏడాది చివరికల్లా బిట్‌కాయిన్ 90 వేల డాలర్లను టచ్ చేస్తుందని చెబుతున్నారు.



## టీఎంసీలో చేరిన టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్

పనజి:అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ శుక్రవారంనాడు తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. 2022లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో టీఎంసీలో లియాండర్ పేస్ చేరడం ఆ పార్టీలో కొత్త ఉత్సాహం నిపింది. లియాండర్ పేస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని మమతా బెనర్జీ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. పేస్ తన చిన్నతమ్ముడు వంటివాడని, తాను యువజన శాఖ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆయన తనకు తెలుసునని, ఆయన చాలా చాలా యంగ్ అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. పేస్ రాకను టీఎంసీ మరో ట్వీట్‌లో తెలియజేస్తూ, 2014 నుంచి ఎదురుచూస్తున్న ప్రజాస్వామ్య ఉషోదయాన్ని కలిసికట్టుగా సాధించేందుకు సమష్టి కృషి సల్పుతామని పేర్కొంది.

టీఎంసీలోకి నటుడు నఫిసా అలీ...

నటుడు నఫిసా అలి, మృణాళిని దేశ్‌ప్రభు సైతం గోవాలో జరిగిన కార్యక్రమంలో టీఎంసీ తీర్థం తీసుకున్నారు. వారిని పార్టీలోకి మమతా బెనర్జీ సాదర స్వాగతం పలికారు. ఈనెల 24న పనజి, నవేలిమ్, సంగ్యూమ్‌లో జరిగిన కార్యక్రమాల్లో 300 మంది టీఎంసీలో చేరినట్టు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, 40 మంది సభ్యులున్న గోవా అసెంబ్లీలో బీజేపీకి 17 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఎంజీపీ, జీఎఫ్‌పీ, ముగ్గురు ఇండిపెండెంట్ల మద్దతుతో అధికారంలో ఉంది. కాంగ్రెస్‌కు 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## రోజుకు 27 కోట్ల విరాళం

బెంగళూర్, అక్టోబరు 29, ప్రజావాక్యం ప్రతినిధి:మనసున్న మారాజులకు.. మా మంచి శ్రీమంతులకు భారతదేశంలో కొదవేలేదు. ఒకరికి మించి మరొకరు తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. దేశంలో అత్యంత ఔదార్యం కలిగిన సంపన్నుడిగా ఐటీ దిగ్గజం విప్రో అధినేత అజీమ్ ప్రేమ్జి మరోసారి నిలిచారు. అత్యధిక దానాలు చేసిన సంపన్నుల జాబితాలో అజీమ్ ప్రేమ్జి అగ్ర స్థానంను దక్కించుకున్నారు. ఐటీ కంపెనీ విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ 2020-21 ఆర్థిక సంవత్సరంలో రోజుకు రూ. 27 కోట్లు అంటే మొత్తం రూ.9, 713 కోట్లు విరాళంగా ఇచ్చారు. దీంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న భారతీయుల్లో ఆయన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఎడెల్‌గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రోపీ లిస్ట్ 2021 ప్రకారం కోవిడ్ మహమ్మారి బారిన పడిన సంవత్సరంలో అజీమ్ ప్రేమ్‌జీ తన విరాళాలను దాదాపు మరో పావువంతు పెంచారు. అజీమ్ ప్రేమ్‌జీ తర్వాత స్థానంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన శివ్ నాడార్ ఉన్నారు. ఆయన ఏడాదికి 1,263 కోట్ల రూపాయలను స్వచ్ఛంద కార్యక్రమాలకు విరాళంగా ఇచ్చారు.ఇక ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ రూ.577 కోట్లతో మూడో స్థానంలో నిలవగా.. కుమార్ మంగళం బిర్లా రూ.377 కోట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. దేశంలో రెండవ అత్యంత సంపన్నుడు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ విపత్తు సహాయానికి 130 కోట్ల విరాళాలతో దాతల జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉన్నారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ర్యాంకింగ్ కూడా మెరుగుపడి రూ.183 కోట్ల విరాళంతో జాబితాలో ఐదో స్థానంలో నిలిచారు. హిందుజా కుటుంబం 166 కోట్ల విరాళంతో జాబితాలో ఆరవ స్థానాన్ని ఆక్రమించింది. టాప్ 10 దాతలలో బజాజ్ కుటుంబం, అనిల్ అగర్వాల్, బర్మన్ కుటుంబం ఉన్నాయి. బజాజ్ కుటుంబం రూ.136 కోట్ల విరాళంతో హురున్ ఇండియా ఫిలాంత్రోపీ జాబితాలో 7వ స్థానంలో నిలిచింది. డాబర్ గ్రూప్‌కు చెందిన బర్మన్ కుటుంబం 502 శాతం వృద్ధితో రూ.114 కోట్ల విరాళంతో 10వ స్థానంలో నిలిచింది.లార్సెన్ ఑ టూబ్రో మాజీ ఛైర్మన్ నాయక్ రూ. 112 కోట్ల విరాళంతో జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. అతను తన ఆదాయంలో 75 శాతాన్ని స్వచ్ఛంద ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారు.ఈ ఏడాది 17 మంది ఈ జాబితాలో చేరారు, మొత్తం రూ.261 కోట్లు విరాళంగా ఇచ్చారు. దేశంలోని అతిపెద్ద పెట్టుబడిదారు రాకేష్ జున్‌జున్‌వాలా రూ. 50 కోట్ల విరాళంతో ఎడెల్‌గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రోపీ లిస్ట్ 2021లో అత్యంత ఉదారంగా ప్రవేశించిన వ్యక్తిగా అగ్రస్థానంలో నిలిచారు.జెరోధా సహ వ్యవస్థాపకులు నితిన్, నిఖిల్ కామత్ వాతావరణ మార్పుల పరిష్కారాలపై పనిచేస్తున్న వ్యక్తులు. కంపెనీలకు మద్దతుగా రాబోయే కొద్ది సంవత్సరాల్లో రూ.750 కోట్లను హామీ ఇచ్చారు. అతను జాబితాలో 35వ స్థానంలో ఉన్నాడు. 35 ఏళ్ల నిఖిల్ కామత్ ఈ జాబితాలో అతి పిన్న వయస్కుడైన ఆటగాడు కూడా. ఈ సంవత్సరం హురున్ ఇండియా ఫిలాంత్రోపీ జాబితాలో తొమ్మిది మంది మహిళలు చేర్చబడ్డారు. రోహిణి నీలేకని ఫిలాంత్రోపీకి చెందిన రోహిణి నీలేకని రూ.69 కోట్లు విరాళంగా ఇచ్చారు. యూఎస్ వీకి చెందిన లీనా గాంధీ తివారీ రూ.24 కోట్లు, అను అఘా రూ.20 కోట్లు విరాళంగా అందజేశారు.



## జమ్మూ-కశ్మీరులో పాఠశాలలు, రోడ్లకు అమర సైనికుల పేర్లు

శ్రీనగర్ అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : జమ్మూ-కశ్మీరులోని రోడ్లు, పాఠశాలలు, భవనాలకు ఉగ్రవాదంపై పోరులో అమరులైన సైనికులు, ప్రముఖ సాహితీవేత్తల పేర్లు పెట్టబోతున్నారు. భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అమరుల త్యాగాలను గుర్తించి, గౌరవించే లక్ష్యంతో ఈ కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జమ్మూ-కశ్మీరు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షతన అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిల్ సమావేశం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలలు, రోడ్లు, భవనాలకు అమర సైనికులు, ప్రముఖుల పేర్లు పెట్టాలనే నిర్ణయానికి ఆమోదం తెలిపిందని పేర్కొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే 108 మంది పేర్లతో ఓ జాబితాను తయారు చేసినట్లు తెలిపారు. ఈ జాబితాలో ఎక్కువగా భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది పేర్లు ఉన్నాయని, సాహిత్య అకాడమీ అవార్డులు పొందినవారి పేర్లు కూడా ఉన్నాయని, వీరంతా జమ్మూ-కశ్మీరుకు చెందినవారని తెలిపారు. జమ్మూ-కశ్మీరు భద్రత, అభివృద్ధి కోసం అసాధారణ సేవలందించినవారిని గుర్తించి, గౌరవించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 2014లో ఉరిలో సైనిక శిబిరంపై జరిగిన ఉగ్రవాద దాడిలో అమరుడైన అసిస్టెంట్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అక్బర్, 2009లో కుప్వారాలో చొరబాటుదారులను తిప్పికొట్టేందుకు జరిగిన కార్యకలాపాల్లో అమరుడైన పారాట్రూపర్ షబీర్ అహ్మద్ మాలిక్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.

## వ్యాక్సిన్ వేసుకుంటే ఎంట్రీ...

న్యూయార్క్, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: అమెరికా తలుపులు తెరుచుకుంటున్నాయి. ట్రావెల్ గైడ్‌లైన్స్‌ను రివైజ్ చేసిన అగ్రరాజ్యం.. చైనా, ఇండియా సహా పలు దేశాలపై విధించిన ట్రావెల్ ఆంక్షలను ఎత్తేయాలని నిర్ణయించింది. విదేశీ పౌరులు నవంబర్ 8 నుంచి తమ దేశంలోకి వచ్చేందుకు యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ ఓకే చెప్పారు. అయితే కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు వేసుకున్నోళ్లకే పర్మిషన్ ఇస్తున్నారు. అమెరికాకు వెళ్లే వాళ్లు.. బోర్డింగ్ టైమ్‌లోనే కరోనా నెగెటివ్ రిపోర్టు చూపెట్టాలని వైట్‌హౌస్ ప్రకటించింది. అప్‌డేట్ చేసిన ట్రావెల్ గైడ్‌లైన్స్‌ను జారీ చేసింది. కొత్త అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ సిస్టమ్ ప్రకారం.. ఇతర దేశాల వాళ్లు అమెరికాకు పోవాలంటే వ్యాక్సిన్ ఫుల్‌గా వేసుకోవాలి. విమానంలో ఎక్కేటప్పుడే వ్యాక్సినేషన్ స్టేటస్‌ను ప్రూఫ్‌గా చూపెట్టాలి. ప్యాసింజర్ చూపిన ప్రూఫ్‌లోని పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఇతర సమాచారం నిజమా కాదా, ప్రూఫ్‌లో ఉన్న వివరాలు, ప్యాసింజర్ వివరాలు ఒక్కటేనా, అది ప్రభుత్వం జారీ చేసినదేనా అనేది ఎయిర్‌లైన్స్ చెక్ చేసుకోవాలి. సదరు వ్యాక్సిన్లు ఎఫ్‌డీఏ ఆమోదించిన లేదా ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యవసర వినియోగానికి అనుమతిచ్చిన లిస్టులో ఉండాలని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ప్రివెన్షన్(సీడీసీ)




స్పష్టం చేసింది. ఆయా గుర్తింపులు ఉన్న వ్యాక్సిన్లు వేసుకున్న వాళ్లనే అమెరికాలోకి అనుమతిస్తారు. ప్రస్తుతం పిల్లలకు వ్యాక్సిన్ వేయడంలేదు. దీంతో తమ దేశంలోకి వచ్చే18 ఏండ్లలోపు వాళ్లను వ్యాక్సినేషన్ నుంచి అమెరికా మినహాయించింది. ఆరోగ్య సమస్యల వల్ల వ్యాక్సిన్ వేసుకోని వాళ్లు, అత్యవసరంగా అమెరికాకి వచ్చే వాళ్లు, వ్యాక్సిన్లు తక్కువగా పంపిణీ జరుగుతున్న దేశాల నుంచి నాన్ టూరిస్ట్ వీసా ద్వారా వచ్చే వాళ్లను వ్యాక్సిన్ రూల్స్ నుంచి మినహాయించారు. అయితే వీళ్లలో ఎవరైనా అమెరికాలో 60 రోజుల కంటే ఎక్కువ ఉంటే.. అక్కడి వ్యాక్సిన్ వేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు అంగీకారం తెలుపుతూ ముందుగానే లెటర్ ఇవ్వాలి. టెస్టింగ్ ప్రోటోకాల్స్‌ను కూడా అమెరికా మార్చింది. టీకాలు వేసుకోని ప్రయాణికులు (అమెరికా పౌరులు, చట్టబద్ధమైన శాశ్వత నివాసితులు(ఎల్‌పీఆర్) లేదా ప్రభుత్వం ఆమోదించిన విదేశీ పౌరులు).. బయలు దేరడానికి ఒకరోజు ముందే కరోనా టెస్టు చేయించుకోవాల్సి ఉంటుంది. 2 నుంచి 17 ఏండ్ల మధ్యనున్న వాళ్లు డిపార్చర్‌కు ముందుగా టెస్టు చేయించుకోవాలి. వ్యాక్సిన్ వేసుకున్న వ్యక్తి, 18 ఏండ్లలోపు వాళ్లతో ట్రావెల్ చేస్తుంటే.. డిపార్చర్‌కు 3 రోజుల ముందుగానే టెస్టులు చేయించుకోవాలి.

## రూ.5.27 కోట్ల విలువైన నకిలీ విత్తనాలు, ఎరువుల పట్టివేత



రాయచూరుఅక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: : ఉత్తర కర్ణాటక పరిధిలోని 13 జిల్లాలో రూ.5.27 కోట్ల విలువైన నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను స్వాధీనం చేసుకున్నట్లు నకిలీ విత్తనాలు, ఎరువుల నిఘా విభాగం బెళగావి జాయింట్ డైరక్టర్ జిలాని మొకాశి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 79 చోట్ల తమ బృందం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. రాయచూరు జిల్లాలో క్రిమిసంహారక మందులకు సంబంధించి 85 నమూనాలు తీసుకోగా వాటిలో నాలుగు నకిలీవగా గుర్తించామని, ఆయా షాపుల యజమానులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. లింగసుగూర్, రాయచూరు తాలూకాల్లో నకిలీ ఉత్పత్తులు ఎక్కువగా చలామని అవుతున్నాయన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్‌లను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

# వివక్షలేని సేవలను ధరణి పోర్టల్ అందిస్తుంది: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: వివక్షలేని సేవలను ధరణి పోర్టల్ అందిస్తుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు దేశంలోనే తొలిసారిగా ధరణి పోర్టల్‌ను అక్టోబర్ 29, 2020న ప్రారంభించి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. దేశంలోనే భూ పరిపాలనా రంగంలో విప్లవాత్మకమైన మార్పుని, ధరణి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లాలో సమర్ధవంతంగా అమలు అవుతోందని పేర్కొన్నారు. ధరణి అనేది రెవెన్యూ పరిపాలనలో సురక్షితమైన, అవాంతరాలు లేని, ట్యాంపర్ ప్రూఫ్ గా ఉందని, వివక్షలేని సేవలను అందించే వినూత్నమైన, అత్యాధునిక ఆన్‌లైన్ పోర్టల్ అని కలెక్టర్ సూచించారు. భూ సంబంధిత లావాదేవీలకు ధరణి వన్-స్టాప్ పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లాలో ధరణి సమర్ధవంతంగా అమలవుతోందని వివరించారు. ధరణిని సమర్ధవంతంగా అమలు చేయడంలో పాలుపంచుకుంటున్న జిల్లాలోని సహచర అధికారులు, తహసీల్దార్లు, మండల అధికారులను అభినందిస్తున్నానని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో తమ పూర్తి సహాయ, సహకారాలు, నిరంతర మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న రాష్ట్ర స్థాయి అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ధరణి ప్రారంభంతో, రిజిస్ట్రేషన్ సేవలు ప్రజల ఇంటి వద్దకే చేరాయి. గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగేవి. అప్పుడు జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండేవి కావు. ఇప్పుడు జిల్లాలో ప్రతి తహశీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలియజేసినారు. భూపరిపాలనలో ధరణి కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని, వ్యవసాయ సంబంధిత భూ రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం నిమిషాల్లో పూర్తి అవుతున్నాయన్నారు. ధరణి ప్రారంభానికి ముందు దీనికి గంటలు, గంటల సమయం పట్టేదని, గతంలో తక్కువగా ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లకై ఎంతో మంది వేచి ఉండే పరిస్థితులు సర్వ సాధారణంగా ఉండేవని తెలిపారు. ధరణిలో ప్రత్యేకతలలో టాంపర్ ప్రూఫ్ పౌరులకు అనువుగా ఉండడం. తక్షణమే రిజిస్ట్రేషన్ తోపాటు వెంటనే మ్యుటేషన్ జరిపే సౌకర్యం. పారదర్శకత. ఆధునిక సాంకేతికత వినియోగం. వివక్షకు తావులేకుండా ఉండడం. అతితక్కువగా అధికారుల జోక్యం ఉంటుందన్నారు. అడ్వాన్స్ గా స్లాట్ బుకింగ్ సౌకర్యం. బయో మెట్రిక్ నిర్ధారణ. ప్రతీ సర్వే నెంబర్ కు మార్కెట్ విలువ నిర్ధారణ. రిజిస్ట్రేషన్లతో పాటే మ్యుటేషన్. రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ సుంకం మొత్తామ్ ఆటోమేటిక్ గా నిర్ధారణ సౌలభ్యం. ఆన్లైన్ చెల్లింపులు లాంటి ప్రత్యేకతలుఉన్నాయన్నారు. అక్కడికక్కడే ఈ-పట్టాదార్ పాస్ పుస్తకం జారీ, పోస్ట్ ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకం బట్వాడా. నిషేదిత భూములకు ఆటో-లాక్ విధానం. నిత్యం పెరుగుతున్న మార్పులు, అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చుకునే సామర్థ్యం ధరణి యొక్క ప్రత్యేకత అని తెలియజేసినారు. ప్రస్తుతం ధరణిలో 31 లావాదేవీల మాడ్యూల్స్, 10 ఇన్ఫర్మేషన్ మాడ్యూల్స్ ఉన్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు ధరణి పోర్టల్ ద్వారా 90,201 స్లాట్ లు బుక్ కాగా, 85,619 ఫిర్యాదులను పరిష్కరించి 94.92 శాంతం లక్ష్యం సాధించడమైందన్నారు. అపరిష్కృతంగా ఉన్న 4,582 ఫిర్యాదులను త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ నిఖిల ఈ సందర్భంగా తెలియజేసినారు. మండలాల వారిగా జిల్లాలో మొదటి స్థానంలో పూడూర్ మండలంలో 15133 ఫిర్యాదులు ధరణి ద్వారా అందగా 14287 పరిష్కరించడం జరిగిందని, అలాగే పరిగిలో 13734 కు, 12939, దోమలో 12396 కు 11667, కుల్కచర్లలో 12045 కు 11345, నవాబుపేటలో 4509 దరఖాస్తులకు 4259 పరిష్కరించడం జరిగిందన్నారు. మోమిన్ పెటలో 4247 కు 3962, మర్పల్లిలో 4019 కు 3880, వికారాబాద్ లో 3618 కు 3432,కొడంగల్ లో 2722 కు, 2672, ధారూర్ లో 2730 కి 2655, బొంరాస్ పెటలో 2675 కు, 2606, దౌల్తాబాద్ లో 2388 కు 2304,పెద్దముల లో 1809 కు 1756, తాండూర్ కు 1750 కు 1669, యాలాలలో 1666 కు 1589, బషీరాబాద్ లో 1607 కు 1558,కోటపల్లి లో 1541 కు 1485, బంట్వారంలో 1123 కు 1073 అలాగే చౌడాపూర్ కొత్త మండలంలో 489 ధరణి ద్వారా భూ సమస్యలపై ఫిర్యాదులు అందగా, 454 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ నిఖిల తెలియజేసినారు. నిషేదిత భూముల విషయంలో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించేసందుకు గాను గ్రామాలవారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నెలరోజుల్లో పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ధరణి ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా ప్రజలందరికీ కలెక్టర్వి జ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పూడూర్ తహసీల్దార్ కిరణ్ కు, పరిగి తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి కి, దోమ తహసీల్దార్ వహీదా ఖాతూన్ లను శాలువాలాతో ఘనంగా సన్మానిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసినారు. రెవిన్యూ సిబ్బంది కూడా ఈ సందర్భంగా కలెక్టర్ కు శాలువతో సన్మానంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, వికారాబాద్ ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డి లతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు దేశంలోనే తొలిసారిగా ధరణి పోర్టల్‌ను అక్టోబర్ 29, 2020న ప్రారంభించారని, నేటితో పోర్టల్ విజయవంతంగా ఒక సంవత్సరం తన కార్యకలాపాలను పూర్తి చేసుకొని, దేశంలోనే భూ పరిపాలనా రంగంలో విప్లవాత్మకమైన మార్పుని, ధరణి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లాలో సమర్ధవంతంగా అమలు అవుతోందని జిల్లా కలెక్టర్ నిఖిల కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ఉత్సవ కార్యక్రమంలో తెలియజేసినారు. ధరణి అనేది రెవెన్యూ పరిపాలనలో సురక్షితమైన, అవాంతరాలు లేని, ట్యాంపర్ ప్రూఫ్ గా ఉందని, వివక్ష లేని సేవలను అందించే వినూత్నమైన, అత్యాధునిక ఆన్‌లైన్ పోర్టల్ అని కలెక్టర్ సూచించారు. భూ సంబంధిత లావాదేవీలకు ధరణి వన్-స్టాప్ పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లాలో ధరణి సమర్ధవంతంగా అమలవుతోంది. ధరణి ని సమర్ధవంతంగా అమలు చేయడంలో పాలుపంచుకుంటున్న జిల్లాలోని సహచర అధికారులు, తహసీల్దార్లు, మండల అధికారులను అభినందిస్తున్నానని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో తమ పూర్తి సహాయ, సహకారాలు, నిరంతర మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న రాష్ట్ర స్థాయి అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ధరణి ప్రారంభంతో, రిజిస్ట్రేషన్ సేవలు ప్రజల ఇంటి వద్దకే చేరాయి. గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగేవి. అప్పుడు జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండేవి కావు. ఇప్పుడు జిల్లాలో ప్రతి తహశీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలియజేసినారు. భూపరిపాలనలో ధరణి కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని, వ్యవసాయ సంబంధిత భూ రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం నిమిషాల్లో పూర్తి అవుతున్నాయన్నారు. ధరణి ప్రారంభానికి ముందు దీనికి గంటలు, గంటల సమయం పట్టేదని, గతంలో తక్కువగా ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లకై ఎంతో మంది వేచి ఉండే పరిస్థితులు సర్వ సాధారణంగా ఉండేవని తెలిపారు.

ధరణిలో ప్రత్యేకతలలో టాంపర్ ప్రూఫ్ పౌరులకు అనువుగా ఉండడం. తక్షణమే రిజిస్ట్రేషన్ తోపాటు వెంటనే మ్యుటేషన్ జరిపే సౌకర్యం. పారదర్శకత. ఆధునిక సాంకేతికత వినియోగం. వివక్షకు తావులేకుండా ఉండడం. అతితక్కువగా అధికారుల జోక్యం ఉంటుందన్నారు. అడ్వాన్స్ గా స్లాట్ బుకింగ్ సౌకర్యం. బయో మెట్రిక్ నిర్ధారణ. ప్రతీ సర్వే నెంబర్ కు మార్కెట్ విలువ నిర్ధారణ. రిజిస్ట్రేషన్లతో పాటే మ్యుటేషన్. రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ సుంకం మొత్తామ్ ఆటోమేటిక్ గా నిర్ధారణ సౌలభ్యం. ఆన్లైన్ చెల్లింపులు లాంటి ప్రత్యేకతలుఉన్నాయన్నారు. అక్కడికక్కడే ఈ-పట్టాదార్ పాస్ పుస్తకం జారీ, పోస్ట్ ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకం బట్వాడా. నిషేదిత భూములకు ఆటో-లాక్ విధానం. నిత్యం పెరుగుతున్న మార్పులు, అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చుకునే సామర్థ్యం ధరణి యొక్క ప్రత్యేకత అని తెలియజేసినారు. ప్రస్తుతం ధరణిలో 31 లావాదేవీల మాడ్యూల్స్, 10 ఇన్ఫర్మేషన్ మాడ్యూల్స్ ఉన్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు ధరణి పోర్టల్ ద్వారా 90,201 స్లాట్ లు బుక్ కాగా, 85,619 ఫిర్యాదులను పరిష్కరించి 94.92 శాంతం లక్ష్యం సాధించడమైందన్నారు. అపరిష్కృతంగా ఉన్న 4,582 ఫిర్యాదులను త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ నిఖిల ఈ సందర్భంగా తెలియజేసినారు. మండలాల వారిగా జిల్లాలో మొదటి స్థానంలో పూడూర్ మండలంలో 15133 ఫిర్యాదులు ధరణి ద్వారా అందగా 14287 పరిష్కరించడం జరిగిందని, అలాగే పరిగిలో 13734 కు, 12939, దోమలో 12396 కు 11667, కుల్కచర్లలో 12045 కు 11345,నవాబుపేటలో 4509 దరఖాస్తులకు 4259 పరిష్కరించడం జరిగిందన్నారు. మోమిన్ పెటలో 4247 కు 3962, మర్పల్లిలో 4019 కు 3880, వికారాబాద్ లో 3618 కు 3432,కొడంగల్ లో 2722 కు, 2672, ధారూర్ లో 2730 కి 2655, బొంరాస్ పెటలో 2675 కు, 2606, దౌల్తాబాద్ లో 2388 కు 2304, పెద్దముల లో 1809 కు 1756, తాండూర్ కు 1750 కు 1669, యాలాల లో 1666 కు 1589, బషీరాబాద్ లో 1607 కు 1558,కోటపల్లి లో 1541 కు 1485, బంట్వారంలో 1123 కు 1073 అలాగే చౌడాపూర్ కొత్త మండలంలో 489 ధరణి ద్వారా భూ సమస్యలపై ఫిర్యాదులు అందగా, 454 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ నిఖిల తెలియజేసినారు. నిషేదిత భూముల విషయంలో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించేసందుకు గాను గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నెలరోజుల్లో పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ధరణి ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా ప్రజలందరికీ కలెక్టర్వి జ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పూడూర్ తహసీల్దార్ కిరణ్ కు, పరిగి తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి కి, దోమ తహసీల్దార్ వహీదా ఖాతూన్ లను శాలువాలాతో ఘనంగా సన్మానిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసినారు. రెవిన్యూ సిబ్బంది కూడా ఈ సందర్భంగా కలెక్టర్ కు శాలువతో సన్మానంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, వికారాబాద్ ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డి లతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికి మనుగడ లేదు: అందెల శ్రీరాములు



బాలాపూర్: అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: రైతుల సంక్షేమం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిజెపి అన్నదాతలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికి మనుగడ లేదనీ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.ధాన్యం కొనుగోళు ఆపితే ఊరుకోమని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు కిసాన్ మోర్చా ధర్నా. రైతు సంక్షేమం కోసం రైతుబంధు ఇస్తున్నామంటూ సీఎం కేసీఆర్... వరి వేస్తే ఉరే అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పంటల సాగుపై ప్రభుత్వ అధికారులు, సీఎం కేసీఆర్ సహా మంత్రులు చేస్తున్న కర్రపెత్తనం సరైంది కాదన్నారు. అనాదిగా సాగు చేస్తున్న సంప్రదాయ పంటలను వరి వేస్తే ఉరే అంటూ... అన్నదాతలను భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని కలెక్టర్లు బెదిరింపులకు పాల్పడటానికి ప్రధాన కారణం సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం ముందుకు పోలేదన్నారు. ఆరుగాలం కష్టపడి పండించే పంటలపై పెత్తనం చేస్తే ఉసురు తగులుతుందని అందెల శ్రీరాములు విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులను అక్రమంగా అరెస్టు చేసి బేగంబజార్ సహా ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించి గంటల తరబడి కూర్చొబెట్టడం... సీఎం కేసీఆర్ అహంకారానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, అంజయ్య యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు సుదర్శన్ యాదవ్, శ్రవణ్, కందుకూరు మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ జంగారెడ్డి, అంజిరెడ్డి, చెన్నారెడ్డి సహా బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు :బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి ఎవరైనా అమ్మిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవని వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం అని బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్.

బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని తాండూరు, కన్నె పెల్లి, పోలీస్ స్టేషన్లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగురువార రోజున లింగాల గ్రామములో దందేరా రాజన్న అనే యువకున్నీ ఇంటి వద్ద గంజాయి అమ్ముకోవడం మరియు తను సేవించడం కోసం తన ఇంటి వద్ద నిల్వ ఉంచినాడనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగిందని, అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 920 గ్రాముల గంజాయి దొరికిందని వెంటనే విషయం కన్నెపల్లి ఎమ్మార్వో రామచందర్ రావు కు సమాచారం అందించగా ఎమ్మార్వో పంచనామా నిర్వహించి అనంతరం అతన్ని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, రాష్ట్ర పోలీసు శాఖ డిజిపి ఆదేశాల మేరకు రామగుండం కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మంచిరాల డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు గంజాయికి బానిసలైన వ్యక్తులకు ప్రాథమిక దశలో ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు గంజాయి విక్రయిస్తున్న వారిని కూడా అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. యువత గంజాయి కి అలవాటుపడి ఆ మత్తులో నేరాలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలు మరియు ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారిని గమనించాలని ఆయన సూచించారు .గంజాయి సాగు,అక్రమ రవాణా, సేవించడం విషయంలో చాలా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని , గంజాయి రహిత ప్రాంతంగా మార్చే ప్రక్రియకి ప్రజలు అందరూ సహకరించాలని గంజాయి విక్రయిస్తున్నట్లు, సాగు చేస్తున్నారనే, తాగాతున్నారనే సమాచారం తెలిస్తే ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందికి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు.ఈ సందర్భంగా తాండూర్ సి ఐకె, బాబు రావు, కన్నెపల్లి ఎస్ఐ కె, ప్రశాంత్ రెడ్డి, ఏ ఎస్సై శ్రీనివాస్ కానిస్టేబుల్స్ లక్ష్మన్, అశోక్లను ఏసిపి అభినందించారు.ఈ సమావేశంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు రావు తో పాటు కన్నెపల్లి ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫ్లాగ్ డే: జిల్లా ఎస్పి ఎం.నారాయణ



వికారాబాద్ బ్యూరో 29 అక్టోబర్ ప్రజాపాలన : పోలీస్ అమరవీరుల సస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎస్పి ఎం.నారాయణ అన్నారు. దేశ వ్యాప్తంగా అక్టోబర్ 21 నుంచి 30 వరకు వివిద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో 23.10.2021 నాడు ఓపెన్ హౌస్, 24.10.2021 వ్యాస రచనా పోటీలు, 26.10.2021నాడు రక్త దాన శిబిరం, షార్ట్ ఫిలిమ్స్, బెస్ట్ ఫోటోగ్రఫి పోటీలు నిర్వహించడం జరిగిందని వివరించారు. 24.10.2021 నాడు నిర్వహించిన వ్యాస రచనా పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు షార్ట్ ఫిలిమ్స్, బెస్ట్ ఫోటోగ్రఫి లలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా పోలీసు కార్యలయం నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి శ్రీ. యం. నారాయణ మాట్లాడుతూ సరిగ్గా 62 సం"రాల క్రితం 1959 అక్టోబర్ 21 న సముద్ర మట్టానికి 1600 నుండి 1800 అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మద్యన ఉన్న హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో 21 మంది బిఎస్ఎఫ్ బృందం కూంబింగ్ నిర్వహిస్తుండగా, ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఒక్కసారిగా చైనా సైనికులు కాల్పులు జరపడం ప్రారంభించారు. మన బిఎస్ఎఫ్ బృందం వారిని దీటుగా ఎదుర్కొంటూ దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలను అడ్డుగా పెట్టి శత్రు దేశానికి భారత దేశ పౌరుషమును చూపించడము జరిగినది. దేశ రక్షణ కొరకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రాణాలకు తెగించి పోరాడుతున్న క్రమములోనే డిఎస్ పి కరమ్ సింగ్ తో పాటుగా 10 మంది, భారత మాత రక్షణలో వీరమరణం పొందినారు. మరికొందరికి గాయాలు అయ్యాయి. ఈ మద్య కాలంలో కూడా శత్రు సైన్యాలు దేశ సరిహద్దు దాటి వచ్చిన క్రమములో మన వాళ్ళు వీరమరణము పొందడము జరిగినది. 1959 అక్టోబర్ 21 నాడు జరిగిన యుద్ధ భూమిలో దేశం కోసం పోరాడి ప్రాణాలు విడిచిన వారికోసం ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా అక్టోబర్ 21న "పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా"పాటిస్తున్నారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు విడిచిన పోలీసు అమరవీరులకు స్మరించుకుంటూ మీరు ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు ఎసిపి శ్రీ ఎంఏ రశీద్, పరిగి డిఎస్ పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్ పి సత్యనారాయణ, డిఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ భారత్ కుమార్, ఆర్ఐ రత్నం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తరితరులు పాల్గొనడం జరిగింది.




## ఈ యంగ్ ఫిల్మ్ మేకర్ కి కూడా బాలయ్య ఛాన్స్ ఇచ్చేయొచ్చేమో?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రస్తుతం తన మాస్ దర్శకుడు బోయపాటి శ్రీనుతో చేసిన భారీ బడ్జెట్ సినిమా "అఖండ" కంప్లీట్ చేసి రిలీజ్ కి రెడీ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అనంతరం వచ్చిన గ్యాప్ లో బాలయ్య ఊహించని విధంగా ఓ ఓటిటి షో ఓకే చేసి మరో కిక్ ఇచ్చారు. అయితే ఇపుడు బాలయ్య ను గమనిస్తే కంప్లీట్ చేంజ్ కనిపిస్తుంది.కొత్త దర్శకులకి మంచి ఫామ్ లో ఉన్నవాళ్ళకి అవకాశం ఇస్తూ తన నుంచి మరింత కొత్తదనం అందిస్తున్నారు. అయితే ఇదే క్రమంలో బాలయ్య టాలీవుడ్ కి దొరికిన మరో యంగ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మతో ఓ సినిమా చెయ్యొచ్చేమో అనిపిస్తుంది. తన ఆహా షో "అన్ స్టాప్పబుల్" ను ప్రశాంత్ నే దర్శకత్వం వహిస్తున్నాడు.తాను బాలయ్యతో చేసిన ఫస్ట్ ప్రోమో కట్ ను చూస్తే నెవర్ బిఫోర్ విజువల్స్ అలాగే బాలయ్యను ప్రెజెంట్ చేసిన విధంగా ప్రతీ ఒక్కరినీ ఇంప్రెస్ చేసింది. సో ఎలాగో దీనికి వర్క్ చేసిన ఈ ఇద్దరు ఫ్యూచర్ లో ఓ ఫుల్ ఫ్లెడ్జ్ సినిమాతో వస్తే మంచి విజువల్ ట్రీట్ కన్ఫర్మ్ అని చెప్పాలి.

## చివరి దశ షూటింగ్‌లో "తీస్ మార్ ఖాన్"..!



టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయి కుమార్ కథానాయకుడిగా, గ్లామరస్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ కథానాయికగా నటిస్తోన్న తాజా చిత్రం "తీస్ మార్ ఖాన్. విజన్ సినిమాస్ బ్యానర్‌పై నాగం తిరుపతి రెడ్డి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై యాక్షన్ వోల్టేజ్ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి కళ్యాణ్ జి గోగణ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా నుంచి విడుదలైన్ ఫస్ట్ లుక్‌కి మంచి ప్రేక్షకాదరణ లభించింది. హీరో ఆది సాయి కుమార్ పవర్ ప్యాక్డ్ లుక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలు పోషిస్తున్న ఆది సాయి కుమార్ ఈ పోస్టర్‌లో నెవర్ బిఫోర్ అనే రేంజ్ లో కనిపించి అందరినీ అలరించారు. ఈ సినిమాలో పాయల్ రాజ్‌పుత్ పాత్ర ఇప్పటి వరకు ఆమె చేసిన చిత్రాలకు భిన్నంగా, ఇది వరకు చూడని సరికొత్త క్యారెక్టరైజేషన్‌తో ఉండనుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ గోవాలో జరుగుతుంది. హీరో, హీరోయిన్స్‌పై మంచి రొమాంటిక్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఆది సాయికుమార్ డాన్స్, పాయల్ రాజ్ పుత్ గ్లామర్ ఈ పాటకు ప్రధాన ఆకర్షణ కాగా సినిమా మొత్తానికి ఈ పాట హైలైట్‌గా నిలవనున్నట్టు తెలుస్తుంది.ఇదిలా ఉంటే ఈ సినిమాకు సాయి కార్తీక్ సంగీతం అందిస్తుండగా, బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకోగా త్వరలోనే ఈ సినిమాకి సంబంధించి మరిన్ని విషయాలు వెల్లడి కానున్నాయి.






## రవితేజ "ఖిలాడి" నుంచి బిగ్ అప్డేట్ వచ్చేసింది.!





మాస్ మహారాజ్ రవితేజ హీరోగా చేస్తున్న లేటెస్ట్ అండ్ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ లో దర్శకుడు రమేష్ వర్మతో ప్లాన్ చేసిన భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఖిలాడి" కూడా ఒకటి. రవితేజ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో సాలిడ్ యాక్షన్ తో ఈ చిత్రాన్ని మేకర్స్ తెరకెక్కిస్తున్నారు. మరి ఇప్పుడు షూట్ ఫైనల్ టచ్ లో ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఈరోజు ఓ బిగ్ అప్డేట్ ని రివీల్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.మరి ఇప్పుడు ఈ అప్డేట్ వచ్చేసింది. ఈ చిత్రం నుంచి ఆల్రెడీ ఫస్ట్ సింగిల్ వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోగా ఇప్పుడు మేకర్స్ సెకండ్ సింగిల్ ని రిలీజ్ చెయ్యడానికి డేట్ ఫిక్స్ చేశారు. వచ్చే నవంబర్ 4న దీపావళి కానుకగా ఈ ఇంట్రెస్టింగ్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు.ఇక ఈ చిత్రంలో మాస్ మహారాజ్ డ్యూయల్ రోల్స్ చేస్తుండగా డింపుల్ హయాతి మీనాక్షి చౌదరిలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అలాగే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని పెన్ స్టూడియోస్ మరియు ఏ స్టూడియోస్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## స్టార్ అవ్వడానికి చివరి అస్త్రం సంధించిన హనీ



నాని నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మెహ్రీన్. తెలుగు లో ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కాని అదృష్టం కలిసి రాలేదో లేక మరేంటో కాని ఈ అమ్మడికి స్టార్స్ నుండి ఆఫర్లు అంతగా రాలేదు. కెరీర్ ఆరంభం నుండి ఇప్పటి వరకు కూడా స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాలేదు. రెండేళ్ల క్రితం ఆమె కెరీర్ ఖతం అయ్యిందనే అంతా అనుకున్నారు. చిన్నా చితకా ఆఫర్లు కాకుండా మంచి ఆఫర్లు రాకపోవడంతో ఆమె కూడా సినిమా లకు మెల్లగా గుడ్ బై చెప్పాలని పెళ్లికి ఫిక్స్ అయ్యిందనే వార్తలు వచ్చాయి. కొన్ని కారణాల వల్ల ఆమె పెళ్లి నిశ్చితార్థం తర్వాత ఆగిపోయింది. పెళ్లి క్యాన్సిల్ అవ్వడంతో మళ్లీ సినిమా లపై శ్రద్ద పెట్టడం మొదలు పెట్టింది.అవకాశాల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసిందట. తనకు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికి టచ్ లోకి వెళ్లిందట. ఈమద్య కాలంలో ఇన్ స్టా గ్రామ్ లో రెగ్యులర్ గా ఫొటోలు షేర్ చేస్తూ తన అందంతో పాటు తాను ఏ పాత్రలు ఇచ్చినా చేసేందుకు సిద్దం అన్నట్లుగా హింట్ ఇస్తూ వచ్చింది. ఆమె షేర్ చేసిన హాట్ ఫొటో షూట్ లతో అందాల ప్రదర్శణకు కూడా ఓకే అన్నట్లుగా చెప్పకనే చెప్పింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మెహ్రీన్ వంటి హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే ఖచ్చితంగా మంచి ఆఫర్లు వస్తాయి అనే టాక్ ఎప్పటి నుండో ఉంది. ఇప్పుడు అదే పనిని మెహ్రీన్ చేసేందుకు సిద్దం అయినట్లుగా ఆమె ఎంపిక చేసుకుంటున్న సినిమా లు మరియు సోషల్ మీడియా పిక్స్ ను చూస్తుంటే అర్థం అవుతోంది.ఇండస్ట్రీలో ఆఫర్ల కోసం చివరి అస్త్రంగా ఎవరైనా అందాల ప్రదర్శణకు సిద్దం అవ్వడం. చాలా మంది హీరోయిన్స్ కెరీర్ ఆరంభం నుండి కాస్త పద్దతిగా కనిపించాలనుకుంటారు. ఎప్పుడైతే ఆఫర్లు తగ్గుతాయో... లేదా రావడం లేదు అనుకుంటారో అప్పుడు తమ వద్ద ఉన్న స్కిన్ సో అనే అస్త్రం ను బయటకు తీయడం జరుగుతుంది. స్టార్ అవ్వడం కోసం ఆ అస్త్రంను ఇప్పుడు మెహ్రీన్ తీసిందనే వార్తలు వస్తున్నాయి. ఈమె నటించిన మంచి రోజులు వచ్చాయి సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. ఇక ఎఫ్ 3 సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాల్లో కూడా ఈమె కావాల్సినంత గ్లామర్ షో చేసిందని తెలుస్తోంది. ఈ సినిమాల తర్వాత ఖచ్చితంగా ఆమె కెరీర్ టర్న్ అవుతుందనే నమ్మకంను అభిమానులు కూడా వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ మిల్కీ బ్యూటీ అంటూ పేరు దక్కించుకుని ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకున్న మెహ్రీన్ ఆ రేంజ్ లో సక్సెస్ లను దక్కించుకుంటుందా అనేది ముందు ముందు చూడాలి.




## లా భీమ్లా"..థర్డ్ సింగిల్ పై ఎనలేని హైప్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటిల కాంబోలో తెరకెక్కుతున్న క్రేజీ రీమేక్ అండ్ మల్టీ స్టారర్ చిత్రం "భీమ్లా నాయక్". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ ని జరుపుకుంటుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై చిత్ర యూనిట్ ఎప్పటికప్పుడు అదిరే అప్డేట్స్ ని రివీల్ చేస్తూ వస్తుండగా నిన్న రెండు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ని తెలియజేసారు.వాటిలో భీమ్లా నాయక్ థర్డ్ సింగిల్ కూడా ఒకటి. లాస్ట్ టైం ఈ సినిమా గ్లింప్స్ లో విన్న భీమ్లా టైటిల్ ట్యూన్ ఇప్పుడు విన్నా కూడా ప్రతీ ఒక్కరికీ సాలిడ్ ఎనర్జీ వస్తుంది. మరి ఇపుడు దానిని చిత్ర యూనిట్ రిలీజ్ చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు..ఇక ఈ అనౌన్సమెంట్ రావడంతోనే ఈ మాస్ సింగిల్ పై హైప్ ఒక లెక్కలో వచ్చేసింది. డెఫినెట్ గా భారీ రెస్పాన్స్ అందుకునే మరో సాంగ్ గా ఈ సినిమా నుంచి నిలుస్తుంది అని అంతా ఫిక్స్ కూడా అయ్యిపోయారు. మరి థమన్ కొట్టిన ఈ అవైటెడ్ ఆల్రెడీ చార్ట్ బస్టర్ సాంగ్ ని మేకర్స్ ఎప్పుడు రిలీజ్ చేస్తారో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com